జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 31 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక: 22 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: త్రయోదశి - 06:58:20 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 15:21:17 వరకు కరణంతైతిల - 06:58:20 వరకు, గర - 19:00:31 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - 15:40:18 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

**అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు**
**లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ,మార్చి30(ప్రజాజ్యోతి): బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ

మిగతా12లో..

## కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

**ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఆరోపణలు**

తిరువనంతపురం,మార్చి30(ప్రజాజ్యోతి): కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు బీజేపీ పరోక్షంగా మద్దతిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.

మిగతా 2లో..

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

- త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికిరావాలి
- మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్
- ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన




వాషింగ్టన్,మార్చి30(ప్రజాజ్యోతి): ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్

మిగతా 12లో..



# నియంత్రించాల్సిందే

- ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ
- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన
- నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు
- సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ తగ్గింది
- వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం
- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనుక పెద్ద కుట్ర
- దక్షిణ భారతదేశానికి అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బీజేపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి
- కేసీఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి30(ప్రజాజ్యోతి): ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొంది స్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో

మిగతా 2లో..

## మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ఆపండి

- కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీ తీర్మానం
- పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందుని నిషేధించాలి
- తీర్మానం ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ
- గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- న్యాయవాదుల రక్షణకై అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు
- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,మార్చి30(ప్రజాజ్యోతి): అమెరికా, ఇజ్రాయెల్ – ఇరాన్ యుద్ధాన్ని ఆపేలా కేంద్రం చొరవ చూపాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. మధ్యప్రాచ్యంలో యుద్ధం వల్ల దాదాపు 4 వేల మంది మరణించారని ఉపముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రభావం ఆసియా దేశాలపై తీవ్రంగా పడుతోందని.. ఆర్థిక విధ్వంసం జరుగుతోందని తెలిపారు. యుద్ధ ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉందని భట్టి పేర్కొన్నారు. ఆయా దేశాల మధ్య ఉద్రిక్తతలు ఆగకపోతే ప్రపంచ దేశాల భవిష్యత్తు మరింత

మిగతా 2లో..



### రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలపై

# మండలిలో ఆందోళన

**మంత్రి పొంగులేటి బర్తరఫ్‌కు బిఆర్ఎస్ సభ్యుల డిమాండ్**

**ఒకరోజు మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్**

**శాసనమండలిలో సభ్యుల సస్పెన్షన్ తొలిసారి**

**పొంగులేటిని బర్తరఫ్ చేయండి: గవర్నర్‌కు బిఆర్ఎస్ విజ్ఞప్తి**

హైదరాబాద్,మార్చి30(ప్రజాజ్యోతి): అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని సస్పెండ్ చేసింది. అసెంబ్లీ సెషన్ ముగిసేవరకూ సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. దీంతో పొంగులేటి కంపెనీ అవినీతిపై మండలిలో బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. పొంగులేటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అవినీతిపై సమాధానం చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా మండలి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇలా మండలి సభ్యులపై సస్పెన్షన్ వేటు పడటం ఇదే తొలిసారి

మిగతా 12లో..

## అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు

- సెలెక్ట్ కమిటీకి పంపిన స్పీకర్
- బిల్లును వ్యతిరేకించిన బీజేపీ
- పౌర స్వేచ్ఛను హరించే బిల్లు
- ఇదొక క్రూరమైన ఆయుధం
- విమర్శకుల నోళ్లు మూయించే కుట్ర
- హేట్ స్పీచ్ బిల్లుపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,మార్చి30(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. స్పీకర్ ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేశారు. ఈ బిల్లును గత సోమవారం రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది. ఈ బిల్లుతో ఇక విద్వేష పూరిత ప్రసంగాలకు చెక్ పడనుంది. మతం, కులం, లింగం లేదా ఇతర కారణాల వల్ల సమాజంలో విద్వేషం, అశాంతిని రేకెత్తించే ప్రసంగాలు, రచనలు లేదా సోషల్ మీడియా పోస్టులను అరికట్టడానికి ఉద్దేశించిన చట్టమే హేట్ స్పీచ్ బిల్లు. ఇటువంటి చర్యలకు పాల్పడేవారిపై కఠినమైన జరిమానాలు, 7 ఏళ్ల వరకు జైలు శిక్షలు విధించడం, ఈ నేరాలను నాన్–బెయిలబుల్‌గా పరిగణించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. విద్వేష పూరిత ప్రసంగాలు మొదటి సారి రుజువు అయితే ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. శిక్షతోపాటు రూ. 50 వేలు జరిమానా విధిస్తారు. ఇదే ఘటన మరోసారి పునరావృతమైతే

మిగతా 12లో..

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

- ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు
- సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు
- నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



న్యూఢిల్లీ,మార్చి30(ప్రజాజ్యోతి): చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు

మిగతా 12లో..

## కాళేశ్వరంతో లక్షకోట్లు ప్రజాధనం వృధా

**రాజ్యసభలో కేంద్రమంత్రి పాటిల్ వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,మార్చి30(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ సోమవారం రాజ్యసభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రూ. లక్షల కోట్ల ప్రజాధనం వృథాగా నీళ్లలో పోశారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్ లోపాలే కారణమని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా

మిగతా 12లో..

## చైనా సిసి కెమెరాల బ్యాన్

**బ్యాక్ డోర్ ఉంటుందన్న అనుమానం**
**కొత్త నిబంధనలు తీసుకొచ్చిన కేంద్రం**

న్యూఢిల్లీ,మార్చి30(ప్రజాజ్యోతి): చైనీస్ సీసీటీవీ కెమెరాలను నిషేధిస్తూ భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ భద్రత దృష్ట్యా ఏప్రిల్ 1వ తేదీ నుంచి 'మేడ్ ఇన్ చైనా' కెమెరాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం

మిగతా 12లో..

### అధికారులను అడ్డుపెట్టుకుని

# అరాచకపర్వం

- భూము బౌండరీలను మార్చే ప్రయత్నం
- కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్
- ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి
- వట్టినాగులపల్లిలో బాధితులకు కేటీఆర్ పరామర్శ
- బాధితులకు అండగా ఉంటామని కేటీఆర్ హామీ



హైదరాబాద్,మార్చి30(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు

మిగతా 2లో..

# సంపాదకీయం

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పుడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్దరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి.

జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెటెక్కుతారు. నదీ జలాలలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి.

# నియంత్రించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు



ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి

## చిత్తశుద్ధి ఉంటే ఓవైసీపై చర్య తీసుకోండి

న్యూఢిల్లీ,మార్చి30(ప్రజాజ్యోతి):
హేట్ స్పీచ్ బిల్లుపై చిత్తశుద్ధి ఉంటే, మొదట తెలంగాణ ప్రభుత్వం.. అక్బరుద్దీన్ ఓవైసీపై చర్యలు తీసుకోవాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావనకు తీసుకువస్తే కాంగ్రెస్ సహా విపక్షాలు అడ్డుకున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, అన్ని విపక్షాలు ఏకమై తన గొంతు నొక్కే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఓబీసీల్లో ముస్లింలను మూకుమ్మడిగా చేరుస్తున్నారని.. ఓబీసీలు వెనకపడటానికి కారణమవుతున్నారని ఆరోపించారు. ఓబీసీల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేతో సహా అందరూ అడ్డుకున్నారని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సమాజాన్ని కులంగా గుర్తించి ఓబీసీ జాబితాలో చేర్చిందని... 4 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లు ఎంపీ చెప్పారు. బెంగాల్, తమిళనాడు, కేరళ, తెలంగాణలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. పోటీపడి ఒక వర్గం ఓట్ల కోసం కక్కుర్తి పడుతున్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల స్థానాల్లో ముస్లింలే పోటీ చేశారన్నారు.

## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

మొదటిపేజీ తరువాయి..

అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. లాకర్లలో దాచిన వస్తువులను బ్యాంకు అధికారులు చూడరని, వాటిని రికార్డు చేయరని స్పష్టం చేశారు. కాబట్టి విలువ ఆధారంగా బీమా కవరేజీ అందించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఈ మేరకు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఈ అంశాన్ని (ఃజీనీ ÷నీఔ।సబ) లేవనెత్తగా ఆర్థిక మంత్రి దీనిపై స్పందించారు. 'లాకర్లలోని వస్తువులను బ్యాంకు సిబ్బంది తనిఖీ చేయలేరు. అలా చేయడం బ్యాంకు రూల్స్‌కి విరుద్ధం. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయి. లాకర్ వార్షిక అ÷-దదెకు 100 రెట్లు పరిహారం చెల్లిస్తున్నాయి' అని ఆమె గుర్తుచేశారు. లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీలు చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని మంత్రి తెలిపారు.

## కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

మొదటిపేజీ తరువాయి..

ఈ ఎన్నికల్లో పోటీ యూడీఎఫ్‌కు, సీపీఎం-బీజేపీ కంబైన్‌కు మధ్యే జరగనుందని అన్నారు. పట్టంనాంతిట్ట జిల్లాలోని అదూర్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, కేరళలో యూడీఎఫ్ ఉండకూడదని బీజేపీ కోరుకుంటోందని, ఎందుకంటే కాంగ్రెస్‌కు మాత్రమే జాతీయ స్థాయిలో బీజేపీని సవాలు చేయగలిగే శక్తి ఉందనే విషయం వాళ్లకు బాగా తెలుసునని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో తాము సైద్ధాంతిక పోరాటం చేస్తున్నామని తెలిపారు. విపక్ష నేతలను సెంట్రల్ ఏజెన్సీలు టా÷-గ్గ÷ట్ చేస్తున్నాయని, కానీ ఎల్డీఎఫ్‌పై మాత్రం ఎలాంటి దర్యాప్తులు ఉండవని రాహుల్ విమర్శించారు. తనపై 36 కేసులు పెట్టారని, 55 గంటల సేపు నిర్విరామంగా ప్రశ్నించారని అన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్‌పై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని, కానీ ఇటీవల పాలక్కాడ్ పర్యటనలో శబరిమల అంశాన్ని లేవనెత్తడం మరిచిపోయారని రాహుల్ విమర్శించారు. శబరిమలలోని అయ్యప్ప ఆలయంతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడకపోవడం ద్వారా బీజేపీ, ఎల్డీఎఫ్ కలిసి పనిచేస్తున్నట్టు స్పష్టమవుతోందన్నారు. యూడీఎఫ్ అధికారంలోకి వస్తే ఆలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం

మొదటిపేజీ తరువాయి..

భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు..
తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

# మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ఆపండి

మొదటిపేజీ తరువాయి..



ఆందోళనకరంగా మారొచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఇప్పుడు ఆగకపోతే మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్ – ఇరాన్ యుద్ధాన్ని ఖండిస్తున్నామని.. ఆయా దేశాల మధ్య శాంతి పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. యుద్ధాన్ని ఆపే దిశగా భారత ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తీర్మానం చేస్తున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. తెలంగాణలో పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందుని నిషేధించాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. రైతులు వ్యవసాయానికి వాడుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ ప్రమాదకరంగా మారిందని.. అందుకే తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు సభ్యులకు మంత్రి వివరించారు. ఇది ప్రాణాంతక రసాయనమని.. దీన్ని అనేక దేశాల్లో నిషేధించారని తెలిపారు. పారాక్వాట్ డైక్లోరైడ్ వాడడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలతో రైతులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వాడి అనేక మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. సుస్థిర సేంద్రీయ వ్యవసాయ లక్ష్యాలకు ఇది అడ్డుగా మారిందని.. దీని తయారీ, వాడకం, రవాణా, దిగుమతి ఇలా అన్ని విధాలుగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గడ్డి మందుని నిషేధించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తూ రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేశారు. ఇటీవలే నడుగు రాహుల్ రామకృష్ణ సోదరుడు దీనికి బలయ్యారు. గిగ్ వర్కర్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. గిగ్ వర్కర్ల బిల్లును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ లో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి వివేక్.. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామని అన్నారు. గిగ్ వర్కర్లతో స్వయంగా మాట్లాడి డ్రాఫ్ట్ బిల్లు రెడీ చేశామని అన్నారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల డ్రాఫ్ట్ బిల్లుపై కంపెనీలతో 5 సార్లు మీటింగులు పెట్టామని...చట్టం తీసుకొస్తే కంపెనీలకు ఎలాంటి నష్టం ఉండదని వివరించామన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అండగా స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామన్నారు వివేక్. మొదటిసారి తప్పు చేస్తే రూ. 50 వేలు, రెండోసారి రూ. లక్ష, మూడోసారి తప్పు చేస్తే రూ. లక్షా 50 వేలు పెనాల్టీ విధిస్తామని స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిర్యాదుల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గిగ్ కార్మికుల రిజిస్ట్రేషన్, పర్యవేక్షణకు 'సామాజిక భద్రత , సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తారు. ఇందులో మహిళలు, దివ్యాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. ప్లాట్‌ఫాం ఆధారిత కార్మికులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐడీ) కేటాయిస్తారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి అందుతాయి. అగ్రిగేటర్లు (సంస్థలు) జరిపే లావాదేవీల నుంచి 1శాతం నుంచి 2 వరకు నిధులను సేకరించి, వాటిని సంక్షేమ నిధికి జమ చేస్తారు. ఈ నిధిని కార్మికుల బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ , పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలకు ఉపయోగిస్తారు. యాజమాన్యాలకు, కార్మికులకు మధ్య వచ్చే తగాదాలను పరిష్కరించేందుకు బలోపేతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. ఇబ్బందుల నివారణకు ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు పనిచేస్తాయి. కార్మికులను పనిలో నుంచి తొలగించినా లేదా పేమెంట్లు ఆపేసినా.. తక్షణమే ఫిర్యాదు చేసేందుకు 'ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు' జిల్లా స్థాయి అధికారులతో కూడిన యంత్రాంగం ఉంటుంది.

ఇంతకాలం యాప్ కంపెనీలు ఏ ప్రాతిపదికన ఆర్డర్లు ఇస్తున్నాయి, పేమెంట్లు ఎలా లెక్కిస్తున్నాయి అనే దానిపై స్పష్టత ఉండేది కాదు. ఇకపై యాప్ కంపెనీలు ఇష్టమొచ్చినట్లు రేట్లు తగ్గించడం, కార్మికులను ఇబ్బంది పెట్టడం కుదరదు. కార్మికులకు ఇచ్చే పేమెంట్లలో పారదర్శకత ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలకు జరిమానాలు విధిస్తారు. న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తీసుకొస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు శాసనసభలో వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో న్యాయవాదులు వామనరావు దంపతులు హత్యకు గురైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పట్టపగలే వారిని హత్య చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నేతల ప్రోద్బలంతోనే వారు హత్యకు గురైనట్లు ఆక్షేపించారు. అప్పట్లో వామనరావు కుటుంబసభ్యులకు న్యాయం జరగలేదని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఈ బిల్లు తీసుకొస్తున్నట్లు చెప్పారు.

## దక్షిణ సూడాన్‌లో మృత్యుఘోష

న్యూఢిల్లీ,మార్చి30(ప్రజాజ్యోతి):
దక్షిణ సూడాన్ మరోసారి వ ం ృ త ం య ఎ ంో ష తో విలవిలలాడిపయింది. రాజధాని జుబా శివార్లలోని ఓ బంగారు గని వద్ద తలెత్తిన వివాదంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా.. 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'ఓ బంగారు గనిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో 70 మందికిపైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు' అని పోలీసులు తెలిపారు. దక్షిణ సూడాన్ ప్రతిపక్ష పార్టీ 'సూడన్ పీపుల్స్ లిబరేషన్ మూవ్‌మెంట్ ఇన్ అపోజిషన్' ఈ దాడిని ఖండించింది. ప్రభుత్వ బలగాలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని ఆరోపించింది.

**NOTICE**
**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, LATUR, DISTRICT LATUR, (MAHARASHTRA STATE)**

**M.A.C.P. No. 289/2024**
**Bhagyashri Vs. Hari**
**Exh. No.23**

To,
RESPONDENTS NO. 5
5. Renuka shobha W/o Shivaji Mohale,
Age -30, Occ. H.H.,
R/o. Jaynur Tq. Utnur Dist. Adilabad (State - Telangana).

Take notice that the above name applicant has made application to this Court application u/s. 166 of M.V. Act for transfer of suit from you.

You being one of the above said respondent No.5 is hereby warned to appear before this court in person or by a pleader duly instructed on the Dated **04/05/2026** at 10.30 a.m. in Principal District Judge, Latur. It show cause against the application, failing where in the said application will be head and determined exparte.

Given under my hand and seal of this court this 23/03/2026.

**Asst. Supdt.**
**Dist. Court. Latur.**
**Maharashtra**

**CHANGE OF NAME**

I, **NIMMALA SANJEEV REDDY S/O NAGORAO (old name)** born on 27-06-1974 at karanji earlier was Holding Passport No. L5414955 DT: 11-10-2013 hereby changing my Name and henceforth in future I would be known as **NIMMALA SANJEEV S/O NAGORAO (new name)** H.No. 3-37 Karanji, Adilabad-504309, Telangana State.

**DECLARANT.**
**NIMMALA SANJEEV**
**S/O NAGORAO**

**Place: Karanji**
**Date:30-03-2026**

## జిల్లాకు 2 స్కోచ్ అవార్డుల పట్ల

- ఎమ్మెల్యే బొజ్జుపటేల్ సమక్షాన ఇంచార్జి మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్, అధికారులు
- అవార్డులు అధికారుల కృషికి నిదర్శనం ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఖానాపూర్ మార్చి 30 (ప్రజాజ్యోతి) :** ఇటీవలే ఢిల్లీ కేంద్రంగా జాతీయ స్థాయిలో నిర్మల్ జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించడం అధికారుల కృషికి నిదర్శనమని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటకశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి అన్నారు జిల్లాకు లభించిన అరుదైన ప్రశంస పట్ల జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, డిఆర్‌డిఓ అధికారిని విజయలక్ష్మి జిల్లా వైద్య శాఖ అధికారి రాజేందర్లతో పాటు రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు లభించ డం ఎంతో గర్వకారణం అని మంత్రి ప్రశంసించారు. పొనికివనం, ఏర్పాటు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు అధికా రులను ప్రశంసిస్తూ మున్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తూ, మార్గ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రికి, మంత్రి జూపల్లి, సీతక్క, దామోదర రాజనరసింహ లకు జిల్లా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందాపూర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం



**కెరమెరి, మార్చి 30 ప్రజాజ్యోతి :** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని ఇందాపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును సోమవారం ప్రారంభించారు. ఈ రహదారిని ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి సహకారంతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం బుచ్చయ్య, మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం, ఉప సర్పంచ్ మొహర్లే మోహన్ పాల్గొని రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెలగని దీపాలతో రహదారిపై ప్రయాణమెల!



**మంచిర్యాలరూరల్ మార్చి30(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన లైట్లు వెలగకపోవడంతో వాహ నదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం పూట పూర్తిగా చీకటి కమ్మేయడం తో ఈ మార్గంలో ప్రయాణించే వారు ప్రమాద భయంతోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెల కొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈరహదారిపై వాహనాల రాకపోకలు కొనసాగుతున్నప్పటికీ తగినంత వెలుతురు లేకపోవడం వల్ల ప్రమా దాల అవకాశాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు రోజూ పెద్ద సంఖ్యలో పర్యాటకులు, స్థానిక ప్రజలు,ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకా కుండా సమీప గ్రామాల ప్రజలు కూడా ఇదే రహదారిని ఉపయోగిస్తున్నారు. రహదారి వెంట ఏర్పాటు చేసిన లైట్లు చాలా రోజులుగా పనిచేయకపోవడం వల్ల రాత్రి సమయంలో రహదారి పూర్తిగా చీకటిలో మునిగిపోతుంది. కొన్ని చోట్ల లైట్లు దెబ్బతినగా,మరికొన్ని చోట్ల విద్యుత్ సరఫరా లేకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. చీకటి కారణంగా వాహనదారులు రహదారిపై ఉన్న గుంతలు, మలుపులు స్పష్టంగా కనిపించక ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు,ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో అడవి ప్రాంతం కావడంతో అడవి జంతువులు కూడా రహదారిపైకి రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. స్థానిక ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ అవి పనిచేయకపోవడం వల్ల ప్రజల ప్రయోజనం నెరవేరడం లేదని అంటున్నారు. రహదారి భద్రత కోసం లైట్లు అత్యంత అవసరమని,ముఖ్యంగా ప్రాజెక్టుకు వెళ్లే మార్గం కావడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈనేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి స్ట్రీట్ లైట్లు మరమ్మతులు చేయాలని లేదా పనిచేయని లైట్ల స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా రహదారి వెంట అదనంగా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని,రాత్రి సమయంలో సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లైట్లు సక్రమంగా వెలిగితే వాహనదారులకు భద్రత కల్పించడంతో పాటు ప్రమాదాలను నివారించవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణ శాసనమండలి శాసనసభ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆదివాసి డెంష (నృత్య) ప్రదర్శన







- ఆకట్టుకున్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్
- ఆసక్తిగా తిలకించిన సభ్యులు మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానం

**ఖానాపూర్ మార్చి 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆనవాయితీగా వస్తున్న శాసనమండలి, శాసనసభ సభ్యులకు (ఎమ్మెల్యే) (ఎమ్మెల్సీ) ఇటీవల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో పాల్గొన్న పలువురు సాంస్కృతిక కార్యక్రమాలలో క్రీడలు, ఆట పాటలు ప్రదర్శనలు వివిధ రకాల ఏకపాత్ర అభినయాలు నాటకాలు డాన్స్ సాంప్రదాయ నృత్యాలు ఇతరత్రా కార్యక్రమాల్లో పలువురు పలు పలు విధాలుగా తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి మన్ననలు పొందారు ఈ ధర్మిల క్రీడల్లో భాగంగా కబడ్డీ ఆటను చలాకిగా ఆడిన నిర్మల్ జిల్లా ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు ఆదివాసీ సాంప్రదాయ డేన్స ప్రదర్శనలో అత్యంత సాంప్రదాయంతో పాటు చక్కటి అభినయంతో నృత్య ప్రదర్శన చేసిన తీరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇతర మంత్రులు, సభ్యులతో పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు తిలకించారు అత్యంత ప్రతిభ పాటవాలతో ప్రదర్శించిన కార్యక్రమానికి ప్రశంసిస్తూ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఇతర సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక షీల్డ్ అందజేశారు శాసనసభ కార్యక్రమాల్లో ప్రజా అభివృద్ధి తో పాటు ప్రాంతాల్లో గల తమ నియోజకవర్గాల అభివృద్ధి తో పాటు పలు సమస్యల్ని సభలో వ్యక్తపరిచి నిధులు కేటాయించుకుని దిశలో నివేదికలు ప్రవేశపెట్టి ప్రభుత్వ పరంగా పెట్టిన బిల్లులకు ఆమోదాన్ని తెలిపే క్రమంలో, ఇలాంటి సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అలసట తీరి ఉత్సాహాన్ని కలుగజేస్తూ సమావేశాలు సజావుగా జరిగే విధంగా సూచిస్తాయని శాసనసభ,శాసన మండలి సభ్యులు వెల్లడించారు.

**ఖానాపూర్‌లిఎమ్మెల్యే భేష్‌లి సీఎం రేవంత్ రెడ్డి :**

ప్రజాసేవ సమస్యలను అసెంబ్లీలో అభివృద్ధిపై లేవనెత్తడమే కాకుండా ప్రభుత్వ పరంగా నినదిస్తున్న పలు కార్యక్రమాల్ని ప్రతిపక్షాలు అడ్డగించినప్పుడు దీటుగా స్పందించడం తోపాటు సాంస్కృత కార్యక్రమాల్లో సైతం నైపుణ్యాన్ని కల్పించిన ఆదివాసి బిడ్డ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ బెస్ట్ అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించినట్లు తెలిసింది. సీఎం ప్రతి సమావేశాలలో పాల్గొన్న సందర్భంగా అది ఎక్కడి నియోజకవర్గ,జిల్లాల,రాష్ట్ర ఇతర రాష్ట్రలో పాల్గొన్నా ఏదో ఒక సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ప్రస్తావన తేవడం సీఎం రేవంత్ రెడ్డికి పరిపాటు పేదింటి ఇందిరమ్మ ఇంట్లో నివాసం ఉన్న ఆదివాసి పోరు బిడ్డగా పార్టీకి అంకితభావంతో పనిచేసి ఎమ్మెల్యేగా గెలిచి జిల్లా డిసిసి అధ్యక్షులుగా రాష్ట్ర కార్యదర్శిగా ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ సముచిత న్యాయం కల్పిస్తుందని సూచిస్తూ క్రమశిక్షణకు నిబద్ధతకు ప్రజా సమస్యల పాలన దక్షతకు నిదర్శనమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును ఉదారన పరుస్తూ శభాష్ అని సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి శాసనమండలి చైర్మన్ ఇతర మంత్రులు జిల్లా ఇన్చార్జి మంత్రులు సీతక్క,జూపల్లి కృష్ణారావులు ప్రశంసించారు.

## అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడని అధికారులు!



**మంచిర్యాలరూరల్ మార్చి 30 (ప్రజాజ్యోతి) :** మంచి ర్యాల పట్టణంలో ఇటీవల కాలంలో నాలాలు,మత్తడి కాలువలు,చెరువుల పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు,వ్యాపార సంస్థలు మున్సిపల్ నిబంధనలను పట్టించుకోకుండా నాలాలపై ముఖ్యంగా రాముని చెరువు మత్తడిపై స్లాబ్లు వేసి నిర్మాణాలు చేపడుతు న్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. ముఖ్యంగా రాముని చెరువు పరిసర ప్రాంతాల్లో నాలాలపై నిర్మాణాలు చేసి, ఇనుప గ్రిల్లులతో మూసివేసి శాశ్వత నిర్మాణాలు చేయడం వల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుం దని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాల అనుమతుల కోసం ఒక విధంగా దరఖాస్తు చేసుకుని,వాస్తవానికి మాత్రం అక్రమ మార్గాల్లో భవనాలను విస్తరించడం జరుగుతోందని తెలుస్తోంది. నాలాలపై నిర్మాణాలు చేయడం మాత్రమే కాకుండా,కాలువల మార్గాలను తగ్గించడం, పూర్తిగా మూసివేయడం వంటి చర్యలు చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు పెరిగి, రోడ్లపై నీరు నిలిచిపోయే ప్రమా దం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా లక్ష్మీ టాకీస్ నుంచి ఐబీ చౌరస్తా వరకు,బెల్లంపల్లి చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు ఉన్న ప్రాంతాల్లో నాలా లపై నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల మత్తడి కాలు వలను పూర్తిగా మూసివేసి దుకాణాలు, ఆసుపత్రుల విస్తరణలు చేసినప్పటికీ, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపో వడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వే స్టేషన్ వరకు కొన్ని నాలాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు. అయితే అదే విధంగా లక్ష్మీ టాకీస్ నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంలో మాత్రం అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈవిషయంలో ఒకే విధమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగం సెట్‌బ్యాక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు ప్రైవేట్ ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు కనీస సెట్‌బ్యాక్ వదలకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నాయి. కొన్ని నిర్మాణాలు అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా విస్తరించబడుతున్నప్పటికీ, అధికారుల నుంచి తగిన చర్యలు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. నాలాలపై నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో వరద సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని పట్టణ వాసులు హెచ్చరిస్తున్నారు. వెంటనే నాలాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించాలని,సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకోవాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కార్పొరేషన్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నాలాలపై నిర్మాణాలను తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు జరిపిన యజమానులకు నోటీసులు అందజేసి మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం. అన్వేష్,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- పెన్షన్‌ను పెంచాలి
- మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద సింగరేణి విశ్రాంత ఉద్యోగుల భారీ నిరసన ప్రదర్శన
- న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెన్షన్ పెంచాలని కోల్ పెన్షనర్స్ ధర్నాకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సంఘీభావంగా, మద్దతుగా ధర్నా






**మంచిర్యాల, 30 మార్చి (ప్రజా జ్యోతి) :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఆవరణలో కోల్ ఇండియాలోని బొగ్గు పెన్షనర్లకు పెన్షన్ పెంపుదల చేయాలనే డిమాండ్‌తో న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు మద్దతుగా మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఢిల్లీలో సోమవారం జరుగుతున్న కోల్ పెన్షనర్స్ ధర్నాకు సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులైన పెన్షన్ దారులు నల్ల బ్యాడ్జ్‌లు ధరించి, ప్లకార్డులు చేతబట్టి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1998లో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్ ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని ఉన్నప్పటికీ, గత 28 సంవత్సరాలుగా ఒక్క శాతం కూడా పెంపు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కరువు భత్యంతో కలిపి 50 శాతం పెన్షన్ పెంపు చేయాలని, కనీస పెన్షన్‌ను 15 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1998 పెన్షన్ ఒప్పందం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి స్కీంను సవరించి పెన్షన్ పెంచాలని, సిపిఆర్ఎంఎస్ -హెల్త్ కార్డు పరిధిని 8 లక్షల నుంచి 25 లక్షలకు పెంచాలని కోరారు. 2017 జనవరి నుంచి అమల్లోకి వచ్చిన 20 లక్షల గ్రాచ్యుటీ సీలింగ్‌ను విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. గోల్డెన్ హ్యాండ్‌షేక్ తీసుకున్న పలువురు ఉద్యోగులు ప్రస్తుతం 350 నుంచి ఒక వెయ్యి వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్నారని, ఇది ప్రభుత్వాలు ఇచ్చే ఆసరా పెన్షన్ కంటే తక్కువగా ఉందని తెలిపారు. కనీస జీవన అవసరాలు కూడా నెరవేర్చలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తక్కువ పెన్షన్ పొందుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలని, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణిలో మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని, కొత్త అండర్‌గ్రౌండ్ బొగ్గు గనులను ప్రారంభించాలని, మెడికల్ బోర్డు వెంటనే ప్రారంభించా లని, ఏరియా ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్లకు ఉచిత వైద్యం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ భారీ నిరసన ప్రదర్శనలో జిల్లాలోని మంచిర్యాల, శ్రీరాంపూర్, మందమర్రి, రామకృష్ణాపూర్, బెల్లంపల్లి ప్రాంతాల నుంచి వృద్ధాప్యాన్ని లెక్కచేయ కుండా పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చులు, నిత్యావసరాల ధరల పెరుగుదల కారణంగా ప్రస్తుతం పొందుతున్న పెన్షన్ సరిపోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవప్రదమైన జీవితం గడపడం కష్టమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, ఉపాధ్యక్షుడు పాను గంటి పోషం, సలహాదారుడు మహేందర్ రాజు, మందమర్రి ఏరియా నాయకులు రామ్ రావేందర్, ఆడెపు రాజేశం, రేణికుంట కొమురయ్య, బి. రాజన్న, శ్రీరాంపూర్ నాయకుడు బింగి రాజేశం, గజెల్లి సుదర్శన్, మేకల రమేష్, బెల్లంపల్లి నాయకుడు శ్రీనివాస్, రామకృష్ణాపూర్ ఏరియా నాయకుడు కాలువల నర్సయ్య, కార్యదర్శి అడిచర్ల రాజేశం, కేంద్ర కమిటీ నాయకులు రమేష్, మురహరి, నిచ్చకోళ్ల అంజన్న, పోతరాజుల చంద్రయ్య, రాంబాబు, గోపతి లక్ష్మణ్, సర్వేశ్వర చారి, దేవులపల్లి రామస్వామి, రాజన్న గౌడ్, భీంసేన్, హనుమాండ్ల బుచ్చయ్య, విఘ్నేష్, రాజ్ మొహమ్మద్, చుక్క నారాయణ,బి.కృష్ణ కె.దేవయ్య, ఎంఎస్ అలీ భేగ్, మంచాల రామయ్య, గుజ్జ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు 'గాలికుంటు' నివారణ టీకాలు



**నేరడిగొండ మార్చి 30 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని పీచర గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువులకు వచ్చే ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందిస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలం మార్పుల సమయంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య బృందం పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుశీల్ (పశువైద్యాధికారి) పి.అరుణ్ కుమార్ (సిబ్బంది) సిడం జంగు సిబ్బంది. ఈ టీకాల కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్



**బోథ్, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** స్థానిక ఎన్నికలలో ఇచ్చిన హామీని బోథ్ మండలంలోని బిర్లాగొంది గ్రామ సర్పంచ్ రాజేందర్ నిలబెట్టుకున్నారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి ఆడబిడ్డ పెండ్లికి సొంత డబ్బులు పది వేల నూట పదహారు రూపాయలు సాయం చేస్తానని హామీ ఇచ్చినట్టుగా పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం గ్రామంలో పవర్ సంతోష్ కుమార్తె వివాహానికి గ్రామ యువకులతో కలిసి ఆర్థిక సహాయం అందించి తన పెద్ద మనసును చాటుకున్నారు. దీంతో గ్రామస్తులు ఆయన సేవను కొనియాడుతూ శభాష్ సర్పంచ్ అంటూ తాను ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారదిశగా ప్రజా పిర్యాదులు

– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వెల్లడి



**ఖానాపూర్ మార్చి 30 (ప్రజాజ్యోతి) :** పోలీసులకు సం బంధించిన ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు ఉన్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్ట పరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్య లను పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వ కంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఫిర్యాదుల్లోప్రజలకు న్యాయం చేయడమే తమలక్ష్యం అని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.

## నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



**ఆసిఫాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి :** (ప్రధానమంత్రి జన్‌మన్ యోజన కింద ఆదిమ జాతి గిరిజనులకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా సొనాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వాంకిడి యువజన అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, ఏఈ నాగరాజుతో కలిసి పీఎం జన్‌మన్ యోజన కింద గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగవంతంగా పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**జన్నారం, మార్చ్ 30 (ప్రజాజ్యోతి) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్ మొర్రిగూడ గ్రామ సర్పంచ్ విజయ- లచ్చన్న లు అన్నారు. సోమవారం రోజున జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం రోజున అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని, ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పంకజ, తిమ్మాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పిట్ట రాజారావు,కామెర రాజన్న, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో ప్రజల సమస్యల వెల్లువ

### 167 ఫిర్యాదులు స్వీకరణ

మహబూబ్‌నగర్, మార్చి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ): జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదుల వెల్లువ వెల్లువెత్తింది. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 167 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బీ. హరిప్రియ, డీఆర్‌ఓ రాంరెడ్డిలకు వివరించారు. ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించిన కలెక్టర్, ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్‌పి సీఈఓ వెంకట రెడ్డి, డీఆర్డీఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

### వెంకటాపూర్ పర్యటనలో అదనపు కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్‌నగర్, మార్చి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



మధుసూదన్ నాయక్ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.

సోమవారం మహబూబ్‌నగర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలపై మల్టీ పర్పస్ వర్కర్లతో మాట్లాడి, పనుల అమలు తీరు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని శుభ్రంగా ఉంచే దిశగా క్రమం తప్పకుండా పనులు నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించిన ఆయన, నర్సరీ నిర్వహణపై పలు సూచనలు చేసి మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

## ఎస్సీలకు భారీ సబ్సిడీ పథకాలు

### ఏప్రిల్ 8లోగా దరఖాస్తులు

### ఈ-వాహనాలు, సోలార్ యూనిట్లు, పశుసంవర్ధక యూనిట్లకు అవకాశం

మహబూబ్‌నగర్, మార్చి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థుల ఆర్థికాభివృద్ధి కోసం పలు సబ్సిడీ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్



ఆధ్వర్యంలో "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26" కింద ఈ అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలలో భాగంగా రూ.1 లక్ష వరకు విలువ గల ఎలక్ట్రికల్ టూ వీలర్లపై 90% సబ్సిడీ, రూ.3 లక్షల విలువ గల ఎలక్ట్రికల్ ఆటో రిక్షాలపై 70% సబ్సిడీ అందించనున్నారు. అలాగే రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ మరియు పశుసంవర్ధక యూనిట్లకు రూ.5 లక్షల వరకు 60% సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://tgobmmsnew.cgg.gov.in ద్వారా ఏప్రిల్ 8లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతల విషయానికి వస్తే, టూ వీలర్ మరియు ఆటో రిక్షా యూనిట్లకు అభ్యర్థుల వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. వ్యవసాయ, సోలార్ పరికరాలు, ఉపాధి పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. పశుసంవర్ధక యూనిట్లకు భూమి కలిగి ఉండటం అవసరం. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని పేర్కొన్నారు. మీ-సేవ నుండి పొందిన కుల ధృవీకరణ, ఒక సంవత్సరంలోపు ఆదాయ ధృవీకరణ, ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన బీపీఎల్ వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన వారు సంబంధిత పత్రాల రెండు జిరాక్స్ కాపీలను ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం, రూమ్ నం.105, మొదటి అంతస్తు, మహబూబ్‌నగర్ వద్ద సమర్పించాలి. ఇతర వివరాలకు 9849905996 నంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# ఫిర్యాదులు పరిష్కరించని అధికారులకు మెమోలు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా.. ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

గద్వాల మార్చి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 81 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ఆయా శాఖల వారీగా సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.ప్రతి వారం ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున అర్జీలు రావడమే కాక మామూలు రోజుల్లోనూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని అవే సమస్యలపై తన వద్దకు వస్తున్నట్లు చెప్పారు.ప్రజావాణికి వచ్చే చిన్న చిన్న సమస్యలను కూడా సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించకుండా అపరిష్కృతంగా ఉంచడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రెవిన్యూ,పురపాలక శాఖలలో పెద్ద ఎత్తున పేరుకుపో



యిన ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించకపోవడానికి కారణమేంటని సంబంధిత అధికారులను ప్రశ్నించారు.ప్రతి బుధవారం ఆయా శాఖల జిల్లా అధికారులు తమ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించిన ప్పటికీ చాలామంది పాటించడం లేదని మండిపడ్డారు.ప్రజావాణి అర్జీలు అధిక సంఖ్యలో పెండింగ్ లో ఉంచిన అధికారులకు మెమోలు జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తంగిడి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

### ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో గ్రామాలలో సిసి రోడ్ల కళ నెరవేరుతుంది: బలరాం రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 30 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గంలోని తంగిడి గ్రామంలో సిసి రోడ్ల కలర్ నెరవేర్చేం



దుకు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ మంజూరు చేసినటువంటి సిసి రోడ్లు పనులను గ్రామ సర్పంచ్ లింగప్ప,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి ప్రారంభించారు. ఇటీవల మఖ్తల్ పర్యటన నిమిత్తం విచ్చేసిన పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మను తంగిడి గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తమ గ్రామంలో శ్రీ శ్రీ రోడ్లు వేయాలని ఎంపీని కోరగా స్పందించిన ఎంపీ డీకే అరుణమ్మ అతి తక్కువ కాలం వి బి జి,ఆర్ ఏ ఎం జి నిధుల ద్వారా మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయలతో 120 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి,మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికైన రెండు సంవత్సరాలలోనే మన నియోజకవర్గానికి అనేక అభివృద్ధి కార్యక్రమంలకు పెద్ద ఎత్తున నిధులు తెచ్చిన ఘనత అరుణమ్మ ది అని భవిష్యత్ లో ఎంపీడీకే అరుణమ్మ సహకారంతో క్రిష్ణ మండలానికి మరి నిధులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కీర్లింగ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్రాములు,మక్తల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గుంతల్ హన్మంత్రాయ, జెంసేర్ నర్సింగప్ప, కంప్లి రాజు, బూత్ అధ్యక్షులు నర్సింగ, వార్డు సభ్యులు హన్మంతి బీరప్ప, వడ్డె చిన్నప్ప, ఛిగనూర్ మల్లప్ప, అలంపల్లి జుక్కప్ప,రవిగౌడ, బసవలింగ,మల్లిఖార్జున గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్లు రాస్తారోకో

### ప్రజాస్వామ్య పరిరక్షణ హామీ ఏమైంది: సిఐటియు జిల్లా అధ్యక్షుడు గోవింద్ రాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 30 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతోపాటు,7 వ హామీగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చిందని, కానీ ప్రజాస్వామ్య పరిరక్షణలో దారుణంగా విఫలమైందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ గోవింద్ రాజ్ అన్నారు. చలో హైదరాబాద్ సందర్భంగా హైదరాబాద్ కు వెళ్లిన ఆశా కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయడానీ నిరసిస్తూ సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే ఆశా కార్యకర్తలపై అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు .తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన ఆశలపై, రాష్ట్ర నాయకులపై నియంత్రత్వంగా వ్యవహరించి లాఠీచార్జ్ చేయడమే కాకుండా రాత్రి వరకు ఆడపడుచులను పోలీస్ స్టేషన్లో పెట్టి నిర్బంధించిందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని ఏడవ హామీగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు.




ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మిస్సింగ్ కార్యదర్శి, పుంజనూరు ఆంజనేయులు సిఐటియు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, భరత్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే ఆశా కార్యకర్తల ఇళ్ల దగ్గరికి వచ్చి అక్రమంగా అరెస్టులు చేయడమే కాకుండా మంచినీళ్లు కూడా ఇవ్వకుండా పోలీస్ స్టేషన్లను నిర్బంధించారని విమర్శించారు. తమను కార్మిక వర్గ పోరాటాల పట్ల బాధ్యతారాహితంగా వ్యవహరించిన ఏ ప్రభుత్వము మనుగడ సాధించిన దాఖలాలు లేవన్నారు. విస్మరించి తమ పోరాటాలను అణచివేసిన గత ప్రభుత్వానికి ఏ గతి పట్టిందో గుర్తుతెరగాలని హెచ్చరించారు. తమకు ఫిక్స్డ్ వేతనం 18000 ఇచ్చేంతవరకు, అదనపు పని భారాలు తగ్గించాలని, మట్టి ఖర్చులకు 50,000, ఇన్సూరెన్స్ 50 లక్షల చెల్లించేంతవరకు తమ పోరాటం ఆగిబోదని తక్షణమే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఆశాలకు ప్రత్యేక నిధుల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు గోవిందమ్మ, గౌరమ్మ, యశోద, అమీనా బేగం, ఇందిరా, అనురాధ, సుజాత, లక్షి , నర్సింగమ్మ, వెంకటలక్షి , పార్వతమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (ప్రజాజ్యోతి): జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజావాణి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన



కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 35 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను సమగ్రంగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపేందుకు సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సీఎం, జిల్లా మంత్రి దృష్టికి వచ్చిన ప్రజావాణి అర్జీలు, అలాగే పెండింగ్‌లో ఉన్న వినతులను వారంలోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

### ప్రజలకు ఉచిత పరీక్షలు

### 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సేవలు

మహబూబ్‌నగర్, మార్చి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక





వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఎముకల వైద్యులు, జనరల్ మెడిసిన్, ప్రసూతి & గైనకాలజీ, కంటి వైద్యం, మహిళల ఆరోగ్య నిపుణులు తదితర విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని కలెక్టరేట్ సిబ్బంది మరియు సాధారణ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు, ప్రజలకు రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శిబిరాన్ని సందర్శించి నిర్వహణ గురించి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ కూడా శిబిరాన్ని సందర్శించి స్వయంగా పరీక్షలు చేయించుకున్నారు. వైద్య సిబ్బంది సేవలను వారు అభినందించారు.

## వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మార్చి 30 (ప్రజాజ్యోతి): జిల్లాలోని వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లు, సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సమయానికి అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.




సోమవారం ఒక దినపత్రికలో "మెనూ.. మేం పెట్టిందే తిను" అనే శీర్షికతో వెలువడిన ప్రతికూల వార్తపై కలెక్టర్ స్పందించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించని సంబంధిత అధికారులపై తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎ.ఓ.కు ఆదేశాలు ఇచ్చారు. సంక్షేమ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో హాస్టళ్లు, సంక్షేమ విద్యాలయాలను నిరంతరం పరిశీలించి, మెనూ అమలుపై సమగ్రంగా ఆరా తీయాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, అన్ని వసతి గృహాలు, సంక్షేమ విద్యాలయాలను అధికారులు తరచూ సందర్శించి, పరిస్థితులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# విధుల్లోనే విషాదం.. గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి





**పర్వతగిరి, మార్చి 30 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విధులు నిర్వహిస్తూనే ఓ ప్రభుత్వ ఉపాధ్యా యుడు గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని టూక్యా తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చంద్రశేఖర్(46) సోమవారం ఉదయం సాధారణంగా పాఠశాలకు హాజరయ్యారు. తరగతులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలారు. ఈ ఘటనను గమనిం చిన స్థానికులు వెంటనే ఆయనను నెక్కొండలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందినవారని తెలిసింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## రోడ్డెక్కిన ఆశా వర్కర్లు

- వేతనాలు పెంచాలని డిమాండ్
- మద్ధతు తెలిపిన సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, సీపీఎం, బీఆర్టీయూ సంఘాలు



**ఏటూరునాగారం, ప్రజాజ్యోతి మార్చి 30 :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి 163 వైజంక్షన్ రహదారి పై బైటాయించిన ఆశా వర్కర్లు. సోమవార జరిగిన ఈ ధర్నాలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, సీపిఎం సంఘ నాయకుల మద్దతుతో నిర్వహించారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల సమయంలో ఆశా వర్కర్ల నెల వేతనాన్ని 18 వేయిలకు పెంచుతామని, ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మొండి చేయి ఇంచిందని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సుమారు రెండు వంబల మంది ఆశా వర్కర్లు రోడ్డు పై బైటాయించి గంట పాటు నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల ను చిన్న చూపు చూస్తూ మొండి వైఖరి ప్రదర్శిస్తుందని కారణంగా చాలిచాలని వేతనాలతో పెరిగిన నిత్యవసర ధరలు పెరగడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పెంచుతామన్న నెల వేతనాన్ని 28 వేయిలు పెంచి, ఎన్నిక సమయంలో ఇస్తానన్న మెనిఫెస్టోను అమలు చేయాలి లేదంటే ఉధ్యమాలకు తెరలేపుతామని ప్రభుత్వ పాలన విదానం పై మండిపడ్డారు. రహదారి పై బైటకయించడంతో గంట పాటు వాహనాలు నిలిచి ట్రాఫిక్ అంతరాయంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. పోలీసుల రంగ ప్రవేశంతో ధర్నా విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగమణి, హేమలత, సరిత, కాషీంభీ, వాజేడు, నూగురు వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట మండలల 2 వందల మంది ఆశా వర్కర్లు, సీపీఎం, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, బీఆర్టీయూ సంఘాల నాయకులు దావుద్, కర్ల నర్సింహాచారి, తోకల రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసం పోలీసుల ప్రత్యేక చొరవ

- ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు
- పసరలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం
- 500 మందికి సేవలు,
- 300 మందికి కళ్ల అద్దాలు పంపిణీ
- ములుగు డీఎస్పీ కిషోర్



**గోవిందరావుపేట/ములుగు స్టాఫ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా, పసర లో సోమవారం. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కిషోర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. పసరలోని ఎస్ఎస్ గార్డెన్స్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారం తో. ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు, గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కారకానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి కిషోర్ సార్. పసర సిఐ దయాకర్ సార్ ఎస్ఐ తాజుద్దీన్ సార్లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా, ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్. సిఐ. దయాకర్. ఎస్ఐలు తాజుద్దీన్. కమలాకర్. జగదీష్. పస్రా నార్లాపూర్ తాడువాయి పిఎస్ఐలు. ఆంజనేయులు. సతీష్. శరత్. సిబ్బంది. స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్. వైద్యులు కల్పన . శ్రీజ. వైద్య సిబ్బంది. పోలీస్ సిబ్బంది డ్రైవర్ లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడగింపు ఏప్రిల్ 2 వరకు అవకాశం

**మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్**



**ఎల్కతుర్తి మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో. ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ హైదరాబాద్ ద్వారా 2025 -26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద వివిధ ఆర్థిక సహాయ పథకాల కోసం దరఖాస్తుల గడువును పొడిగిం చినట్లు వెల్లడించారు. ముందుగా నిర్ణయించిన గడువు 24.03.2026 కాగా, దీనిని ఇప్పుడు 02.04.2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంఘం చైర్మన్ ప్రకటించారు. ఈ పథకాల కింద బ్యాంకు అనుసంధానంతో రవాణా రంగంలో ఈవి టూ వీలర్ ఈవి త్రీ వీలర్ వాహనాలు వ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ యూనిట్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హతలు వ్యవసాయేతర పథకాలు: 21-50 సంవత్సరాలు వ్యవసాయ పథకాలు: 21-60 సంవత్సరాలు వార్షిక ఆదాయం: గ్రామీణ ప్రాంతం. 1,50,000 లోపు పట్టణ ప్రాంతం రూ. 2,00,000 లోపు సోలార్ పంపు చెట్లకు కనీసం 2 ఎకరాల భూమి ఉండాలి ప్రాధాన్యత జొమాటో స్విగ్గి రాపిడో వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ కార్మికులకు ఈ వి వాహనాల పథకంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు రేషన్ కార్డ్ కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మీసేవ డ్రైవింగ్ లైసెన్స్ పాస్పోర్ట్ సైజు ఫోటో దివ్యాంగులు అయితే సదరం సర్టిఫికెట్ దరఖాస్తు విధానం కరువులైన అభ్యర్థులు 02.04.2026 లోపు ఆన్లైన్ ద్వారా:tsobmms.cgg.gov.in లేదా సమీప మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. హనుమకొండ జిల్లా ఎలుకవితి మండల పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





**ఎల్కతుర్తి మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :** హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అసెంబ్లీలో అనుచిత వాక్యాలు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ ఎల్కతుర్తి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బిఆర్ఎస్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆయనను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అబ్జర్వర్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, అశోక్ ముఖర్జీ, ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, తౌటం నరేందర్, డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, ముప్పు శ్రీను, అంబాల స్వామి, శనిగరపు వెంకటేష్, అంబాల రమేష్, గొడిశాల అర్జున్ గౌడ్, వార్డు మెంబర్స్ వినయ్ గౌడ్, అంబాల యువరాజు, కోరే పున్నం చందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో తెలంగాణ ఉద్యమకారుల అరెస్ట్



**ఆత్మకూరు, మార్చి 30 (ప్రజాజ్యోతి) :** చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో ఆత్మకూరు పోలీసులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను అరెస్టు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందస్తు చర్యగా పోలీసులు సోమవారం ఈ అరెస్టులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు 2023 శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పలు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ తదితర సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీలను నమ్మి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని ఫోరం నాయకులు

**హామీల అమలు చేయాలంటూ డిమాండ్**

గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని, అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయలేదని వారు విమర్శించారు. దీంతో పలు ఉద్యమకారుల సంఘాలు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమకారులు ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. చేతగానప్పుడు హామీలు ఎందుకు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు మంత్రుల ద్వారా ప్రకటనలు చేయించి ఉద్యమకారుల్లో ఆశలు రేకెత్తించి మోసం చేయడం తగదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమ గురువులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అరెస్టుల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎండి బాబుమియా (చిరు) ఉన్నారు.

# గిరిజన ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో చర్చ చేయాలి

- వనవాసి కళ్యాణ పరిషత్

**ఏటూర్ నాగారం మార్చి 30 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసి నా అసెంబ్లీ సమావేశం లో గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఆ ప్రాంతం నుండి ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు మాట్లాడవలసిన అవసరం ఉన్నదని ఆ ప్రాంత ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు మాట్లాడుతున్నారు. ఇక్కడి ప్రాంతంలోని విద్యార్థులకు, చదువుకున్న యువతకు, విద్యా ఉద్యోగ అవకాశాలు పూర్తిగా మొదు బారిన చెట్టుల, భవిష్యత్తు ఆగమే గోచరంగా కనిపిస్తున్నది. ఈ ప్రాంతంలోనే ప్రజలకు ప్రత్యేకమైనటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి చర్చ జరగడం లేదు, వాటి అమలు చేసే ఆలోచన లేకుండానే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తూ, ఇక్కడున్నటువంటి అపారమైన నిధి నిక్షేపాలను వాడుకుంటూ, తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు కానీ వారికి న్యాయంగా రాజ్యాంగపరమైన హక్కులు చట్టాలు ఎన్ని ఉన్నా గాని వాటిని అమలు చేయకపోతే ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి ల అక్కడలానే కనిపిస్తుంది. ఈ ప్రాంతంలోని యువత తాము గెలిపించుకున్న ప్రజాప్రతినిధులు తమ యొక్క అభిష్టాలను నెరవేరుస్తారు అని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు తప్ప ఫలితం మాత్రం శూన్యం. గత ప్రభుత్వాలు, పరిపాలనలో ఉన్న ఈ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల గురించి చర్చ చేసిన సందర్భంగా దాఖలాలు అసెంబ్లీలో ఎక్కడ కూడా కనిపించకపోవడం ఎంతో శోషనియమైన ఏమైనా విషయం. ఈ ప్రాంత రాజ్యాంగాన్ని ఈ ప్రజలకు అనుకూలంగా అమలు చేయనప్పుడు ఇది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని నిరుద్యోగ యువత వాళ్ళ తల్లిదండ్రులు ఆక్షేపిస్తున్నారు. ఈ ప్రాంతానికి సంబంధించిన ఉద్యోగ, ఉపాధి, వ్యవసాయం రంగాలలో అమలు



చేయకదరిదా పుగా కొన్ని ఏళ్లు గడుస్తున్నాయి, ఇక్కడ ఉన్నటు వంటి హక్కులు చట్టాలు నిర్వీర్యమై నీరు కారిపోతున్నాయి. అలాంటప్పుడు ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉండే ఐటీడీ ఏలు అలంకారప్రాయంగా మాత్రమే కనిపిస్తు న్నాయి కానీ అక్కడ నుండి గతంలో జరిగిన వైభవ పరిపాలన నేడు కాన రావట్లేదని, అభివృద్ధి జరగట్లేదని, సమస్యల పరిష్కారం దొరకక ఈ ప్రాంతం నానా నరకయాతన అనుభవిస్తుంది దీనికి ముగింపు పలకవలసిన ఆవశ్యకతను ఎంతైనా ఉంది. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయవలసిన అవసరం ఉందని కోరుకుంటున్నారు. ఈ స్వయం ప్రతిపత్తి సంస్థల మీద పెట్టుకున్న ఆశలు సన్నగిల్లి అరాకొర బ్రతుకులతో జీవితాన్ని వెల్లతీస్తున్నారు. ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలి అంటే తప్పకుండా రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని కలిగించే చట్టాలను హక్కులను అమలు చేయవలసిన అవసరం ఉన్నది కాబట్టి ఈ ప్రాంతం గురించి తప్పకుండా అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. విద్యాభివృద్ధిలో ఆశించిన పురోగతి లేకపోవడం, ఆరోగ్య సదుపాయాలలో నూతన టెక్నాలజీ అమలు, ఆర్థిక అభివృద్ధి కోసం నూతన పథకాల రూపకల్పన, అడవి, వనరుల అభివృద్ధి, నిరుద్యోగుల ఉపాధి ఉద్యోగ కల్పన, ఐటిడిఏ ల సింగిల్ లయన్ అడ్మినిస్ట్రేషన్, 29 శాఖలలో రిజర్వేషన్ అమలు ఆపై ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం పలు అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది. అటవీ హక్కుల చట్టం దుర్వినియోగం, పైసా చట్ట నీరు కార్చడం, మొదలగు అంశాలపై అసెంబ్లీ సమావేశంలో స్పష్టత రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు



**ఏటూర్ నాగారం మార్చి 30 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా సోమ వారం ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఏటూర్ నాగారం మండల కేంద్రంలోనీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా ఏటూర్ నాగారం వై జంక్షన్ వద్ద ఉచిత కంటి చూపు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏటూర్ నాగారం సీఐ ఆధ్వర్యంలో, ఎస్ఐ మహేష్ పోలీస్ సిబ్బంది కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ అనుముల శ్రీనివాస్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కంటి చూపు ఎంతో ముఖ్యమని తెలిపారు. స్పష్టమైన చూపు లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ప్రతి డ్రైవర్ తన కంటి ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని సూచించారు. శిబిరంలో డ్రైవర్లు, వాహన యజమానులు స్థానిక ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మహేశ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ



**ఎల్కతుర్తి మార్చ్ 30 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఇటీవలే మండల స్థాయి పదవులను రద్దు చేసి విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి ఆదేశాల మేరకు నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానించిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్లు పెద్ది వెంకటనారాయణ గౌడ్, అశోక్ ముఖర్జీ, సమక్షంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 20 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి కేటాయించిన పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఐక్యంగా పనిచేసే పార్టీ బలవపేతానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా తీసుకొని సమిష్టిగా కృషి చేస్తామని అబ్జర్వర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ స్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సమస్యల సాధన నిమిత్తం పరకాల మహా ధర్నాలో పాల్గొన్న ఆత్మకూరు ఆశ వర్కర్లు**




**ఆత్మకూరు, మార్చి 30 (ప్రజాజ్యోతి) :** ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సమస్యల సాధన నిమిత్తం ఆశ వర్కర్లు పరకాల మహా ధర్నాలో పాల్గొన్నారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కార నిమిత్తం పరకాలలో అంబేద్కర్ సెంటర్లో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ దిశగా చర్యలు లేవని అన్నారు. ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఆశ వర్కర్లకు ఒక రూపాయి కూడా కేటాయించకుండా 18వేల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. 20 రోజులుగా ఆశ ఆడబిడ్డలు రోడ్ల మీదికి వస్తున్నా ఎవరికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా వేతనాలు పెండింగులో ఉంటే తమ కుటుంబాలు జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆశ వర్కర్లు భయ్య వరలక్ష్మి, పెరుమాండ్ల రమ, పెరుమాండ్ల అన్నపూర్ణ, తనుగుల ప్రసన్న, కొమ్ము కోమల, కోయిల అన్నపూర్ణ, కోయిల రాధా, ఇరస వడ్ల విజయలక్ష్మి, ఎలగొండ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- ప్రజావాణి కార్యక్రమానికి 138 అర్జీలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 30, (ప్రజాజ్యోతి):** ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జోరుగా రేషన్ అక్రమాలు

## డీలర్లే దళారులుగా మారిన వైనం

## తనిఖీలు మరిచిన అధికారులు




**మునగాల మండల కేంద్రంలో రేషన్ వ్యవస్థలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభుత్వము పేద ప్రజల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది డీలర్లు అక్రమంగా బయటకు తరలిస్తూ లాభాలు పొందుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

మునగాల మార్చి 30 (ప్రజాజ్యోతి ): మునగాల మండల కేంద్రంలో రేషన్ వ్యవస్థలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభుత్వము పేద ప్రజల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది డీలర్లు అక్రమంగా బయటకు తరలిస్తూ లాభాలు పొందుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన ధాన్యం మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో లేదా ఎవరూ గమనించని సమయాల్లో రేషన్ బియ్యాన్ని గోప్యంగా తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. కొంతమంది డీలర్లు దళారులతో కలిసి ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విషయంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, క్రమం తప్పకుండా తనిఖీలు చేయకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు మరింత పెరుగుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. రేషన్ దుకాణాలపై పర్యవేక్షణ లేకపోవడం, స్టాక్ రికార్డులను సరిగా పరిశీలించకపోవడం, లబ్ధిదారుల ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వంటి కారణాలు ఈ సమస్యకు దారితీస్తున్నాయి.

ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ( పిడిఎస్ ) లక్ష్యాలను ఈ అక్రమాలు దెబ్బతీస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మునగాల మండలంలోని అన్ని రేషన్ దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, స్టాక్ వివరాలను సరిచూడాలి. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే బాధ్యులైన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేదలకు అందాల్సిన నిత్యావసర వస్తువులు నిజమైన లబ్ధిదారులకే చేరేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ నిర్బంధాలతో ప్రజాస్వామ్యానికి విఘాతం

### ఆశా వర్కర్ల నిరసనలో మల్లు గౌతంరెడ్డి, రవినాయక్

మిర్యాలగూడ, మార్చి 30(ప్రజాజ్యోతి ): ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మిర్యాలగూడలో ఆశావర్కర్లు ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు .నల్లబ్యానర్ తో పట్టణం లోని సాగర్ రోడ్డు లోని గాంధీ విగ్రహం నుండి అమరవీరుల



స్మారక చిహ్నం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతమ్ రెడ్డి, సహాయ కార్యదర్శి రవి నాయక్ లు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అన్యాయమన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనేపరిష్కరించాలని, కనీస వేతనం చెల్లించి వారిని ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆశా వర్కర్లపై, మిగతా కార్మిక రంగాలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తక్షణమేనిలిపివేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని, లేనిపక్షం లో ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా నాయకుడు భైరం దయానంద్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు మహేశ్వరీ, సరిత, విద్యా , శాంతి, హుసేనమ్మ, గౌస్య, పద్మ, కుమారి, ఇందిరా, ఆచాలి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బావి గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా శరణ్య



ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్దబావి నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా శరణ్య సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ రెండవ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు జల్తారు రాజు యాదవ్ వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.

## కుమ్మరి వృత్తిదారులకు కుల భవనం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలి

ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ, కుమ్మరి సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ నేతృత్వంలో సభ్యులు తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఇప్పటివరకు కుమ్మరి కులానికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి కుల భవనం లేదా స్థలం కేటాయించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కుమ్మరి కులాన్ని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల పరిధిలో ఉన్న ఖాళీ ప్రభుత్వ భూమిని తక్షణమే గుర్తించి, కుమ్మరి వృత్తిదారుల కోసం కుల భవనం నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ భవనం ద్వారా వృత్తిదారులకు శిక్షణ కార్యక్రమాలు, వృద్ధులకు సమావేశ స్థలం, యువతకు అవగాహన మరియు ఉపాధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, కొరుటూరి బాలరాజు,కొరుటూరి నరసింహులు, కొరుటూరి సతీష్, శారాజీపేట గ్రామశాఖ అధ్యక్షులు శనిగరం రవీందర్, మంతపురి గ్రామ శాఖ అధ్యక్షులు కోరుటూరి సిద్ధులు, తేరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన

నాంపల్లి, మార్చి,30(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్ల పైన నిర్బంధ ఖండ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా సోమవారం నాంపల్లి లో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు మండల



కమిటీ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు వాహనాలు ఆపి నినాదాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా చేస్తున్న కార్యక్రమాలను హౌస్ అరెస్టులతో అక్రమ అరెస్టులతో నిర్బంధకాండ విభజిస్తుందని అన్నారు. తక్షణమే ఆశలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనియెడల ఆశ ఉద్యమ ఉధృతం చేస్తామన్నారు. ప్రయాణికులకు రెండు గంటలపాటు ఇబ్బంది కలగడంతో పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ ఈ యూనియన్ మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, శోభ,యాదమ్మ, రజిత అంజమ్మ అరుణ, జ్యోతి సైదమ్మ, పద్మ కౌసల్య, లక్ష్మమ్మ, సునీత,, విజయలక్ష్మి,శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి జీవజలధి బోరులను కాపాడండి!

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం

తుంగతుర్తి, మార్చి 30,(ప్రజా జ్యోతి): గ్రామానికి ఏళ్ల తరబడి తాగునీటిని




అందిస్తున్న బోరులను రోడ్డు విస్తరణ పేరుతో తొలగించవద్దని సర్పంచ్ మరియు గ్రామ పాలకవర్గం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. తుంగతుర్తి నుండి వెంపటి, మానపురం గ్రామాల మధ్య రోడ్డు వెడల్పులో భాగంగా వెంపటి గ్రామ మంచినీటి కి ప్రధాన జీవనాధారమైన బోరులు రోడ్డు పక్కనే ఉండడంతో సదరు కాంట్రాక్టర్ వాటిని తీసివేయాలని సూచించగా వాటిని తొలగించవద్దని గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు తో పాటు వార్డు సభ్యులు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చుతున్న ఈ



బోరులు ప్రధాన నీటి వనరుగా కొనసాగుతుందని, వీటిని తొలగిస్తే గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ బోరు ద్వారా వందలాది కుటుంబాలు నీటిని పొందుతున్నాయని తెలిపారు. రోడ్డు వెడల్పు పనులు అవసరమే అయినప్పటికీ, ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఈ బోరులను కాపాడాలని, అవసరమైతే రోడ్డు మార్గంలో స్వల్ప మార్పులు చేయాలని సూచించారు. గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు కూడా ఈ వినతికి మద్దతు తెలుపుతూ బోరులను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉపాధి హామీలో రెండు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నార్కట్ పల్లి, మార్చి 30 ( ప్రజా జ్యోతి ): ఆత్మీయభరోసా పథకం కింద వ్యవసాయ



కార్మికులకు సంవత్సరానికి 12 రూపాయలు ఇస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. సోమవారం నార్కట్ పల్లి మండలంలోని లింగోటం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పని చేస్తున్న ఉపాధి కార్మికులకు రెండు నెలల నుండి వేతనాలు ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేసిన కూలీలకు వారం వారం బిల్లులు చెల్లించాలని చట్టంలో ఉన్న మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సకాలంలో బిల్లులు రావడం లేదని తెలిపారు. కేంద్ర బడ్జెట్ లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు ఉపాధి హామీకి అవసరము ఉండగా నామమాత్రపు నిధులను కేటాయించి ఉపాధి రంగాన్ని నిర్వీర్యం చేసే పద్ధతుల్లో మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని సరియైన నిధులు కేటాయించకపోవడం మూలంగా కార్మికులకు పెద్ద ఎత్తున వేతనాలు పెండింగ్లో ఉంటున్నాయని దీని మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. పనిచోట ఉదయం మధ్యాహ్నము రెండు పూటలా ఫోటో తీయాలని విధానం మూలంగా నెట్టు పనిచేయని సందర్భంలో ఆరోజు కార్మికులకు హాజరు పడటం లేదని దాంతో పనిచేసిన కూలీలు కూలి రాక నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే రెండు పూటలా ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లును ఉపసంహరించుకొని పేద రాష్ట్రాలు తమ రాష్ట్ర బడ్జెట్లో 40 శాతం నిధులు కేటాయించకపోతే కార్మికులకు అన్యాయం జరుగుతుందని గతంలో ఉన్న పద్ధతుల్లో కేంద్రమే మొత్తం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపదని అన్నారు. పనిచేసే చోట నీడ నీరు కనీస అవసరాలు అయినటువంటి మెడికల్ కిట్టు లాంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం లేదని వెంటనే కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉపాధి హామీ చట్టం తొలగించి దాని స్థానంలో విబిజీ రాంజీ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందనీ అట్టి బిల్లును రద్దు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పై పోరాడాలని ఉపాధి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దలు మండల కార్యదర్శి దండు నాగరాజు సంఘం గ్రామ అధ్యక్షులు మంగ దొడ్ల పద్మమ్మ,ఉపాధ్యక్షులు కుంభగోని అండమ్మ, కార్యదర్శి డెంకెల పద్మ, సహాయ కార్యదర్శి సత్తయ్య,కోశాధికారి మేడబోయిన లింగయ్య,గ్రామ నాయకులు నన్నేసాహెబ్,పోతగోని మౌనిక,దాసరి పద్మ,బొంగు శారద, ఎస్.కె హిమాంబి,దాసరి రేణుక,పిట్టగోని పర్వతాలు,కొత్తపేట రాములు,సూదగాని సునీత,గట్టిగుండ్ల యాదమ్మ, శంకరయ్య పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జితో నిరసన

ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి

ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారిపై అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని సోమవారం ఆశ వర్కర్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని




సారాజుపేట పీహెచ్ సెంటర్ ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అన్యాయం అన్నారు. కనీస వేతనం 18000 చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి విజయలక్ష్మి,ఎర్ర సువర్ణ,గ్యార మాధవి, లక్ష్మీ, కమల,అరుణ, మంజుల,విజయలక్ష్మి, వాణి, యశోద, విజయ,సరిత,సుజాత,కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## వైవిధ్య పంటల సాగుపై రైతులకు దిశానిర్దేశం

గరిడేపల్లి,మార్చి 30(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోనీ పొనుగోడు గ్రామ రైతు వేదికలో వైవిధ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ రైతు విజ్ఞాన కేంద్రం నోడల్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ



సందర్భంగా డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ, రైతులు ఒకే పంటపై ఆధారపడ కుండా వైవిధ్య పంటల సాగు వైపు మళ్లాలని సూచించారు.పంటల మార్పిడి పద్ధతులను అనుసరించ డం ద్వారా నేల ఉర్వరత పెరుగుతుందని,అలాగే రైతులకు ఆర్థిక లాభాలు మెరుగుపడతాయని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చే పంటలను ఎంచుకోవడం అవసరమని చెప్పారు.అలాగే,కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు,నూనె గింజల వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయ వనరులు విస్తరించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం వేణు,వ్యవసాయ అధికారి ప్రియతం కుమార్,ఏఈఓ మనోజ్,పిఏసిఎస్ సీఈవో ఉపేందర్,మరియు పొనుగోడు గడ్డిపల్లి,గరిడేపల్లి కీతవారి గూడెం గ్రామాల రైతులు 30 మంది పాల్గొన్నారు.

### పోచంపాడు గురుకుల పాఠశాల

## ఎదుట మహిళా సంఘాల ఆందోళన

**మెండోరా:మార్చి /30 (ప్రజా జ్యోతి):** పోచంపాడు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఎదుట మహిళా సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని సాయి లిఖిత మృతి చెంది 100 రోజులు పూర్తయినప్పటికీ, ఆమె మరణానికి గల కారణాలను అధికారులు ఇంకా వెల్లడించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయి లిఖిత మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి మహిళా జాగృతి సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు మహిళా సంఘం నాయకురాలు వనజతో పాటు పలువురు మహిళలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ, విద్యార్థిని మృతి వంటి సున్నితమైన అంశంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ పూర్తి చేసి నిజాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ౦అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచారు.

## క్యాసంపల్లిలో ఉచిత గాలికుంటు టీకాల శిబిరం





**కామారెడ్డి రూరల్, మార్చి 30 (ప్రజా జ్యోతి):** క్యాసం పల్లి గ్రామంలో పశుసంపద రక్షణకు, రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో ఉచిత గాలికుంటు టీకాల మహా శిబిరాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, పశువులకు టీకాలు వేయించే కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశు సంపద కీలక పాత్ర పోషిస్తుందని, పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతులు అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టీకాల కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం ద్వారా గాలికుంటు వంటి ప్రమాదకర వ్యాధులను పూర్తిగా నివారించవచ్చని సూచించారు. ఈ టీకాల శిబిరంలో పశువులకు గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్) వ్యాధిని నివారించే టీకాలను వైద్య సిబ్బంది సమర్థవంతంగా అందించారు. గ్రామంలోని పశుపోషక రైతులు పెద్ద సంఖ్యలో తమ పశువులను తీసుకువచ్చి టీకాలు వేయించుకున్నారు. పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ, అవసరమైన వైద్య సలహాలను కూడా అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు రవి కిరణ్, ప్రవీణ్, బాలు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువుల్లో వేగంగా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, దీని వల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువుల బలహీనత వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. కాబట్టి ప్రతి రైతు తప్పనిసరిగా తమ పశువులకు ఈ టీకాలు వేయించుకోవాలని సూచించారు. అలాగే పశువుల శుభ్రత, పోషకాహారం, నివాస వాతావరణంపై కూడా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామాల్లో తరచూ నిర్వహిస్తే పశుసంపద మరింత అభివృద్ధి చెందుతుందని, రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మొత్తంగా ఈ ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడగా, పశువుల ఆరోగ్య రక్షణలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

### ప్రజావాణిలో 117

## దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 30. (ప్రజాజ్యోతి)** ప్రతీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 117 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారులు తమ సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్డీఓ ఎన్ వి గిరి లు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పై వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులనుద్దేశించి మాట్లాడుతూ అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ లో లేకుండా వెంట వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని దరఖాస్తుల పై వివరంగా దరఖాస్తుదారునికి తెలపాలని అన్నారు. ఈ ప్రజావాణి లో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ శేష సాయి లక్ష్మీనారాయణ

## మందిరంలో 63వ వార్షికోత్సవాలు











**నిజామాబాద్ రూరల్ : మార్చ్, 30 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలోని శ్రీ శేష సాయి లక్ష్మీనారాయణ మందిరంలో 63వ వార్షికోత్సవాలను మూడు రోజుల పాటు (28, 29, 30 తేదీలలో) భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు శనివారం మహాగణపతి పూజ, నవగ్రహ మండప ఆరాధనలు, అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం, మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు ఆదివారం ఏకాదశి సందర్భంగా మహాగణపతి పూజ, సర్వదేవతారాధన పూర్వక హోమం, ధాన్య శయ్య, ఫల పుష్పాదివాసాలు, మంగళహారతి, తీర్థప్రసాదాలు, భజనలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. మూడవ రోజు సోమవారం ఆలయ ఆవరణలో అశ్వత్థ లక్ష్మీనారాయణ కళ్యాణాన్ని విశేషంగా నిర్వహించారు. అశ్వత్థ వృక్షాన్ని (రావి చెట్టు) శ్రీ లక్ష్మీనారాయణ స్వరూపంగా, నింబవృక్షాన్ని (వేప చెట్టు) అమ్మవారి ప్రతిరూపంగా భావిస్తూ ఈ కళ్యాణాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు శ్రీకాంత్ పంతులు తెలిపారు. ప్రకృతిలోని పవిత్ర వృక్షాలకు ఈ విధంగా కళ్యాణం నిర్వహించి, వాటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తే భక్తుల కోరికలు నెరవేరుతాయని విశ్వాసం ఉందన్నారు. అనంతరం నవగ్రహాల ప్రతిష్ఠ, బలి ప్రదానం, పూర్ణాహుతి, మంగళహారతి, ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు, మహా అన్నసత్రం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు కార్యక్రమాలకు సహకరించిన భక్తులు, గ్రామ ప్రజలు, పెద్దలందరికీ శ్రీ లక్ష్మీనారాయణుని ఆశీర్వాదాలు కలగాలని ఆలయ కమిటీ సభ్యులు ప్రార్థించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు పారి, పెల్లి శ్రీనివాస్, డా. లింబాద్రి, డా. రవి, బైరి నాగేష్, జంగం బాపూరావు, ఎన్నం చిన్నారెడ్డి, కమ్మరి భాను, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఏప్రిల్ 2 నుండి నిర్వహించే

## గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి మార్చి 30. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో, ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ సభలు, వార్డు , మున్సిపల్ సభల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతో పాటు ప్రజలు, ప్రజా ప్రతినిధులు చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణపై నివేదికలను సిద్ధం చేసి గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలని, ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా ఆహ్వానాలు పంపించాలని ఆదేశించారు. గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు చేసిన నిధులు తదితర వివరాలను గ్రామ సభల సందర్భంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను కరదీపికల రూపంలో తయారు చేసి సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని, అలాగే అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, గ్రామ సభలకు ప్రజలు అధికంగా హాజరయ్యేలా రెండు రోజుల ముందుగానే ప్రచారం నిర్వహించాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు టెంట్లు, షామియానాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మినిట్ టు మినిట్ కార్యక్రమ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ఏర్పాట్లపై ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

## మా ఊరిలో ఐస్ క్రీమ్ అమ్మవద్దు




**దర్పల్లి: మార్చ్/ 30(ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండలం చల్లగరిగే గ్రామంలో ఐస్ క్రీం అమ్మేవారు వచ్చి అమ్మవద్దు వాటి వలన అనేక జబ్బులు వస్తున్నాయి దాంట్లో భాగంగా ఐస్ క్రీమ్ ఊర్లో అమ్మకూడదని నిర్ణయించారు ఒకవేళ ఎవరైనా అమ్మితే వారికి ఐదు వేల రూపాయలు జరిమానా విధిస్తామని సర్పంచి తెలిపారు ఈనిర్ణయానికి ఊరి అందరి సమ్మతం ఉందన్నారు. పిల్లల ఆరోగ్యం చెడి పోకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. చల్లగర్గ గ్రామంలో ఐస్ క్రీమ్ బండి అమ్మడానికి రావద్దు వస్తే 5000/- రూపాయల జరిమానా విధించబడును అని ఒక బ్యానర్ ఏర్పాటు చేసి పెట్టారు.

### దర్పల్లి మండలం

## చల్లగర్గలో చలివేంద్రం



**ధర్పల్లి:మార్చ్/30(ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండల్ చల్లగర్గ గ్రామం జి పి ఆధ్వర్యం లో దర్పల్లి యం ఆర్ ఓ శాంత చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడు తూ ఎండాకాలం వస్తుంది ప్రతి ఒక్కరికి నీరు అవసరం కాబట్టి ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ శాంత, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ జూనియర్

## కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు



**ఆర్మూర్, మార్చి 30 ప్రజాజ్యోతి** ఆర్మూర్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర) ఆర్మూర్ ప్రిన్సిపాల్ గా కె సుభాష్ పదవి బాధ్యతలు ఈరోజు 30-03-2026 స్వీకరించడం వీరు హైదరాబాద్ నాంపల్లి బాలికల జూనియర్ కళాశాల నుండి పదోన్నతి పొంది ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ఆర్మూర్ నందు ప్రిన్సిపాల్ గా రావడం జరిగింది. ఆర్మూర్ నందు ప్రిన్సిపాల్ గా బాధ్యత లు తీసుకున్న కె సుభాష్ మాట్లాడుతూ కళాశాల అడ్మిషన్లు ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కృషి చేస్తాను అని తెలిపారు. కళాశాల అభివృద్ధి కి తోడ్పటూఅందిస్తానని అన్నారు.

### బుస్సాపూర్‌లో

## చలివేంద్రం ప్రారంభం




**మెండోరా: మార్చి /30 (ప్రజా జ్యోతి):** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించేందుకు బుస్సాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నూతిపల్లి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఎండల తీవ్రతను ఎదుర్కొనేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులు దీని ద్వారా ఉపశమనం పొందుతారని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడంలో గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట్‌లో రామస్వామి, హనుమాన్ ఆలయ మహోత్సవాలు

– ఆలయ ప్రాంగణం కిక్కిరిసిన భక్తి జనం – వేలాదిమంది భక్తుల సందడి – గంటల నాదంతో మార్మోగిన గుడి ప్రాంగణం





**సదాశివనగర్, మార్చి 30 (ప్రజాజ్యోతి)** మండలంలోని ధర్మరావుపేట్ గ్రామంలో శ్రీ రామస్వామి ఆలయం మరియు హనుమాన్ ఆలయాల్లో నిర్వహించిన మూడు రోజులపాటు మహోత్సవాలు అపూర్వ వైభవంతో, భక్తి పారవశ్యంతో అంగరంగ వైభవంగా సాగి విజయవంతంగా ముగిశాయి. గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడగా, భక్తుల రాకపోకలతో ఆలయాలు జనసంద్రంగా మారాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఉత్సవాలకు తొలి రోజు ధ్వజస్తంభన కార్యక్రమంతో ఘనంగా శ్రీకారం చుట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ధ్వజారోహణ సమయంలో భక్తుల హర్షధ్వానాలు, మంగళవాయిద్యాల నాదం గ్రామమంతా మార్మోగింది. ఆలయ పరిసరాలను రంగురంగుల పూలతో తోరణాలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా ఆలయాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయిరెండవ రోజు శ్రీ రామస్వామి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ వేడుక భక్తులను భక్తి పరవశ్యంలో ముంచెత్తింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులు తమ కోరికలు తీర్చాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. మూడవ రోజు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులకు అన్నదానం చేయగా, గ్రామ మహిళలు, యువకులు, సేవా దళాలు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం కార్యక్రమం ఎంతో క్రమశిక్షణతో సాగి అందరి ప్రశంసలు అందుకుంది. గ్రామంలో ప్రతి ఇంటి వారు తమ వంతు సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని మహోత్సవంగా నిలిపారు. మూడు రోజులపాటు భజనలు, హారతులు, పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాయి. రాత్రివేళల్లో విద్యుత్ దీపాల కాంతిలో ఆలయాలు మరింత ఆకర్షణీయంగా మెరిసిపోయాయి. పిల్లలు,యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగను మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు. గ్రామంలో ఎక్కడ చూసినా భక్తి గీతాలు, హారతుల ధ్వనులు వినిపించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ మహోత్సవాల్లో గ్రామ సర్పంచ్ ఊమర్. ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. కార్యక్రమాల నిర్వహణలో గ్రామ ప్రజల ఐక్యత, సేవా భావం ప్రతిబింబించింది. గ్రామ ప్రజల సమిష్టి కృషి,భక్తి, నిబద్ధతతో ఈ మూడు రోజులపాటు నిర్వహించిన ఆలయ మహోత్సవాలు ధర్మరావుపేట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా జరిగాయి. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొంది సంతోషంగా పండుగను ముగించుకున్నారు. మొత్తంగా ఈ ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయని గ్రామ పెద్దలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించాలని గ్రామ ప్రజలు సంకల్పించారు.

## ప్రజావాణి వేదికగా సమస్యల పరిష్కారానికి హామీ

– తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చి 30:** వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యంగా పరిగణించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మీ సమస్యలు ఎటువంటివి అయినా సంకోచం లేకుండా ప్రజావాణి కార్యక్రమానికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని, ప్రతి అర్హుడికి న్యాయం జరుగేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 29 :** ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 81 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య,డి.ఆర్.డి. ఓ శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చాలి



**సిద్దిపేట రూరల్, మార్చి 30, (ప్రజాజ్యోతి):** అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇచ్చిన హామీలపై ఎలాంటి పురోగతి కనిపించకపోవడం బాధాకరమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ లన్నారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఎస్పీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు 2500 రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని బీఎస్పీ తరఫున డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు కొండపలకల సంపత్ ఆధ్వర్యం వహించగా, జిల్లా ఈసీ సభ్యుడు రోమాల బాబు, పట్టణ అధ్యక్షుడు గోపాల ప్రసాద్, ప్రసాద్ మౌర్యతో పాటు స్థానిక బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## నీలిమ కుటుంబానికి అండగా ఉంటాం

– తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట, మార్చి 30(ప్రజాజ్యోతి):** చిన్న వయసులోనే అకాల మరణం చెందిన తొగుట మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన బొడ్డు నీలిమ మరణం హృదయ విదారకమైన సంఘటన అని తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. చందాపూర్ కు చెందిన బొడ్డు శ్రీనివాస్ కుమార్తె నీలిమ (18) కు పసి వయస్సులోనే ఆమె జీవితం ముగిసిపోవడం గ్రామమంతటినీ విషాదంలో ముంచెత్తిందన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సోమవారం ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చి తనవంతుగా 5000 ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు జనగామ సుభాష్ గౌడ్, చందా స్వామి, నర్సెట్టి మల్లేశం, బొడ్డు భూమయ్య, పడాల కర్ణాకర్, బెజగామ కిషన్, సిరిసిల్ల మలేశం, హుస్సేన్, ఇస్మాయిల్, పడాల మహేష్, బొడ్డు నరెందర్, బొడ్డు అనిల్, నర్సెట్టి ఇంద్రేషం, బొడ్డు స్వామి, పడాల చిన్న స్వామి తదితరులు ఉన్నారు.

## రైతులపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట, మార్చి 30 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యం చూపుతున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. తొగుటలో పొద్దు తిరుగుడు కేంద్రం ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారన్నారు. పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత తన్నీరు హరీశ్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ముందు ఆందోళన చేయడంతో దిగివచ్చిన ప్రభుత్వం ఆదరబాదరగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొనుగోళ్లకు సంబంధించి ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు చేసుకునేవారన్నారు. నేడు సంచులు లేకపోవడంతో కొనుగోళ్లు చేయకపోవడం చూస్తే రైతులపై వారి నిర్లక్ష్యంకు అర్థం చేసుకోవచ్చున్నారు. మరికొద్ది రోజుల్లో వరి ధాన్యం రావడం జరుగుతుందని, ఇప్పటికే పొద్దుతిరుగుడు ధాన్యంతో మార్కెట్ నిండిపోయి ఉ ందన్నారు. వరి పంట గెల వస్తున్న సందర్భంలో ఎండలు మండుతుండటంతో సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని, కరెంటు కోతలు విధించడంతో రైతులు నానాఅవస్థలు పడుతున్నారన్నారు. వ్యవసాయానికి సాయంత్రం నాలుగు గంటలకు కరెంట్ సరఫరా నిలిపివేసి తెల్లవారుజామున కరెంటు సరఫరా చేయడంతో పంటలు పారడం లేదన్నారు. పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని, అలాగే 24 గంటల కరెంటుతో పాటు గతంలో ఇవ్వని రైతు భరోసా ఇవ్వాలని, రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఆరోగ్యం కన్నా మించిన సంపద లేదు

– సంస్థ చైర్మన్ సత్యనారాయణ



**కొల్చారం (ప్రజాజ్యోతి )** ప్రతి కుటుంబంలో మంచి జీవితం కొనసాగాలంటే ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని సంస్థ చైర్మన్ సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవారం మండలం లోని కొంగోడ్ గ్రామంలో సహన సంస్థ జిల్లాలో బాలల హక్కులు, బాల్యవివాహాలు, బాల కార్మికులు లేని గ్రామాలుగా అంతరించిపోతున్న కలలు భజన, కోలాటం , తబలా, వీణా వాయించడం ఈ కళలు పిల్లలకు నేర్పించాలనే సంకల్పం సహన సంస్థ తీసుకొని వీటిపై అవగాహనా కల్పిస్తుండన్నారు. అలాగే ఆరోగ్యమే మహాభాగ్యం దీనికి మించిన సంపద లేదని గ్రామాలలో గ్రామసభ సమావేశాల్లో సహన సంస్థ తీసుకున్న అంశాల పట్ల ప్రజలకు అవగాహణ కల్పించే కార్యక్రమాలు మరియు ప్రభుత్వ రంగ సంస్థ కేంద్ర ప్రభుత్వ రంగం ప్రవేశపెడుతున్న పథకాల పట్ల అవేర్నెస్ కల్పిస్తున్న విషయాలు విదితమే అన్నారు. అందులో భాగంగా సహన సంస్థ చైర్మెన్ సత్యనారాయణ గ్రామంలో మ్యాకల పోచయ్య అనే వ్యక్తికి కొంత కాలం క్రితం బైక్ యాక్సిడెంట్ లో కుడికాలు విరిగి ఇంటి దగ్గరే ఉంటూ కాలు లేకుండా ఒకే ఒక కాలుతో కట్టే సహాయం తో నడుస్తున్న పోచయ్య ను సంస్థ ప్రతినిధి గమనించి మాట్లాడి వెంటనే మరోక జీవోదయ సంస్థ కో ఆర్డినేటర్ మంజులను కలిసి అతని పరిస్థితి వివరించారు. కోఆర్డినేటర్ మంజుల సానుకూలంగా స్పందించి. ఎడమ కాలు పెట్టించడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా మ్యాకల పోచయ్య మాట్లాడుతూ నాకు సహాయం అందించిన సహన సంస్థ ప్రతినిధులకు జీవోదయ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని సంస్థలను కలుపుకొని ముందుకు వెళ్తూ కొన్ని మావంతుగా ప్రజలకు ఏ అవసరం ఉన్న సహాయ సహకారాలు అందించడమే సంస్థ లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బగాళ్ల స్వామి. వార్డ్ మెంబెర్ యాన్నారం యాదగిరి, మాజి వార్డ్ మెంబర్ స్వామి, దుర్గయ్య, వంజరి ఏగొండ, గణేష్, ఎడ్ల మల్లేశం దుర్గయ్య పాల్గొన్నారు.

## పరిశ్రమల వైపు తొంగి చూడని అధికారులు

- పరిశ్రమలలో కాంట్రాక్టర్ల కమిషన్ల కక్కుర్తి కార్మికులకు తప్పని తిప్పలు పట్టించుకోని సంబంధిత లేబర్ అధికారులు
- గ్రామాలకు సిఎస్ఆర్ నిధులు కొరత
- మరికొన్ని పరిశ్రమలకు అనుమతులు లేకుండా యధావిధిగా పరిశ్రమల సాగింపు
- పరిశ్రమ యజమాన్యాలు గ్రామ అభివృద్ధిలకు తోడ్పడకపోతచర్యలు చేపట్టాలి ప్రభుత్వం
- పరిశ్రమ యజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
- మండలంలోని కొన్ని పరిశ్రమలకు అనుమతులు లేకుండా యధావిధిగా కొనసాగిస్తున్నారు వీరిపై చర్యలు అధికారుల నిర్లక్ష్యం













**మనోహరాబాద్, మార్చ్ 29 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో టిజిఐఐసి పారిశ్రామిక ప్రాంతాలలో అనుమతుల్లేకుండా పరిశ్రమ నిర్వహిస్తున్నారు. ఈ పరిశ్రమల వెనుక అధికారుల నిర్లక్ష్యం ఎక్కువగా కనిపిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నాయి. గ్రామాల అభివృద్ధి కోసం పరిశ్రమల యజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తూ సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వకుండా గ్రామాల అభివృద్ధికి కొంటుపడేలా చూస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ లేకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని పరిశ్రమలలో పనిచేసే కార్మికులు తమ గోడు వెలబోసుకుంటున్నారు. కళ్ళకల్ ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, టీజీఐసీ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా పరిశ్రమలో నెలకొల్పడం వెనక టీజీఐసీ వారి హస్తము ఉందని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన పరిశ్రమలు సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వకుండా గ్రామల అభివృద్ధి కొంటుపడేలా చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్న పరిశ్రమ యజమాన్యాలు చెవుటోడు ముందు శంఖం ఊదినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీడ్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ప్రాంతం కళ్ళకల్ కావడంతో రైతులకు సంబంధించి ఎలాంటి విత్తనాలు తయారవుతున్నాయో ఏ ఒక్కరోజు అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవని పలువురు అధికారులపై విమర్శలు చేస్తున్న పట్టించుకోకపోవడం మరో విశేషమని రైతులంటే ఇంత చులకన అన్న విధంగా రైతులు వ్యవసాయ అధికారులపై మండిపడుతున్నారు. పరిశ్రమ యజమాన్యాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలకు అభివృద్ధి పదేలా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేబర్ లైసెన్స్ లేకుండా కమిషన్లకు అక్కుర్తి పడి లేబర్ని ఇస్తామంటూ కార్మికులను పరిశ్రమలలో ఇష్టం కోసం వాడుకొని వారిని ప్రమాదాలకు గురి చేస్తున్నారని పలు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు. లేబర్ లైసెన్స్ లేకుండా పరిశ్రమలలో ఎలా అనుమతిస్తారని కార్మికులకు వచ్చే వేతనాలతో అందులో నుంచి కమిషన్లు తీసుకొని కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని కార్మికుల ఆరోపిస్తున్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

– మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి



**తొగుట, మార్చి 30(ప్రజాజ్యోతి):** ఆపదలో అండగా ఉండడానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో వరమని మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి తెలిపారు. తొగుట మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన పదిమంది లబ్ధిదారులకు సంబంధించిన మొత్తం రూపాయలు 2 లక్షల 89 వేల ఐదు వందల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి లతో కలిసి దుబ్బాక నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు, గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, సిద్ధి శ్రీనకర్ రెడ్డి, మల్లా రెడ్డి, ముక్కెర కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న గ్రామసభలు

– పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట,మార్చి 30, (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 2న జిల్లా వ్యాప్తంగా గ్రామసభలను నిర్వహించనున్నందున, అన్ని శాఖలు సంబంధిత పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభల్లో ప్రభుత్వ పథకాల అమలు స్థితిగతులను ప్రజలకు పారదర్శకంగా వివరించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలోని పథకాల వివరాలను గ్రామాల వారీగా సిద్ధం చేసి ఆయా మండలాల ఎంపీడీవోలకు అందజేయాలని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500కే సబ్సిడీ గ్యాస్, సన్న వడ్లకు బోనస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉ చిత ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కీలక పథకాలపై సమగ్ర సమాచారం అందించాలన్నారు. లబ్ధిదారులను గ్రామసభల్లో మాట్లాడేలా ప్రోత్స హించాలని సూచించారు. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాల పంపిణీ వంటి కొత్త కార్యక్రమాలపై కూడా పూర్తి సమాచారం సేకరించాలని తెలిపారు. అదనంగా, 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ నెలలో ఆరోగ్యం, రహదారి భద్రత, పిల్లల రక్షణ, మాదకద్రవ్యాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మతో పాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం

– కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు



**తొగుట, మార్చి 30(ప్రజాజ్యోతి):** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మరణించిన చాట్లపల్లి బాలమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది రాజు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనమైన అనిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంకణాల బాలకృష్ణ, కొయ్యడ స్వామి చరణ్ గౌడ్, మహ్మద్ షఫీ, యూత్ అధ్యక్షులు కళ్ళేపు నరేష్, సీనియర్ నాయకులు మిద్దె స్వామి, వోలపు సత్యనారాయణ, ఎర్రోళ్ల అర్జున్, వడ్డే నర్సింలు, జూపల్లి జహంగీర్, చాట్లపల్లి గాలయ్య, శివయ్య, బాలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టోకెన్ ద్వార పొద్దుతిరుగుడు, మక్కాజొన్న కొనుగోళ్లు

– దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి

**తొగుట, మార్చి 30(ప్రజాజ్యోతి):** తొగుట మండల కేంద్రలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో టోకెన్ ద్వారా పొద్దుతిరుగుడు,



మక్కజొన్న ధాన్యాల కొనుగోళ్లు ప్రారంభిస్తున్నామని ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్)లు తెలిపారు. ఈ వారు మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని, పొద్దుతిరుగుడు, మక్కజొన్న పంటల ధాన్యం గింజలను ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందన్నారు. కొంతమంది మార్కెట్ కు వచ్చి తమ రాజకీయ ఉనికి కాపాడుకోవడం కోసం రెచ్చగొడితే రైతులు రెచ్చిపోవద్దన్నారు. నాడు నేడు రైతుల కోసం పని చేసే ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తొగుట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొంగరీ నర్సింలు, కోపరేటివ్ స్పెషల్ ఆఫీసర్ రవి, మార్కెట్ కమిటీ సెక్రటరీ స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ, మాజీ వైస్ చైర్మన్ పోచయ్య, గంగారెడ్డి, సీనియర్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి ముక్కెర కనకయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ, గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో దారుణం..

## విద్యార్థులను చీపురుతో చితకబాదిన వైనం

జగిత్యాల ప్రతినిధి, మార్చి30(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్టీ, గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నారుల పై హాస్టల్‌లో పని చేస్తున్న కామాటి శ్రీనివాస్ దారుణంగా ప్రవర్తించిన విషయం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వారం రోజుల క్రితం జరిగిన ఈ ఘటనలో రాత్రి



సమయంలో పడుకున్న విద్యార్థులను శ్రీనివాస్ చీపురుతో చితకబాదాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీనివాస్ గత నాలుగు నెలలుగా మద్యం మత్తులో విధులకు హాజరవుతూ, విద్యార్థులను తరచూ వేధింపులకు గురిచేస్తున్నాడని తెలుస్తోంది. తాళ్ల ధర్మారం నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన అతడు నిత్యం మద్యం మత్తులో డ్యూటీకి హాజరవుతున్నాడని విమర్శలు ఉన్నాయి. ఈ ఘటనపై హాస్టల్ వార్డెన్ మధుసూదన్ పలుమార్లు మందలించినప్పటికీ ఫలితం లేకపోయిందని సమాచారం. అధికారుల పర్యవేక్షణ లోపమే ఈ ఘటనకు కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి, మార్చి 30(ప్రజాజ్యోతి): ప్రజల నుండి అందిన ప్రజావాణి విన్నపాలపై తక్షణమే విచారణ జరిపి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.




సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఆశతో వస్తారని, వారి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ రోజు ప్రజావాణికి మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో బీర్ పూర్ విద్యార్థిని నిహారికకు ప్రథమ స్థానం

బీర్ పూర్, మార్చి 30 (ప్రజాజ్యోతి): రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలుగు ప్రాచీన, ఆధునిక కవుల' రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో బీర్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె. నిహారిక అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఘనంగా



బహుమతి ప్రదానం ఆదివారం హన్మకొండలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ కవి, సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ చేతుల మీదుగా నిహారికకు బహుమతులను ప్రకటించారు. నిహారిక తరపున ఆమె గైడ్ టీచర్ శ్రీనివాస్ ఈ నగదు బహుమతిని, మెమెంటోను మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పాఠశాలలో అభినందనల జల్లు రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచిన నిహారికను సోమవారం పాఠశాలలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిహారిక సాధించిన ఈ విజయం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రంగ శ్రీనివాస్, నర్సింహా మూర్తి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొని నిహారికకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వివాహ కుటుంబానికి చేయూత ఇచ్చిన వితరణ కల్లూరి రేణుక రాజు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 30 (ప్రజాజ్యోతి) సిరిసిల్ల పట్టణ ప్రగతినగర్ కు చెందిన సందవేణి రజిత-విష్ణుప్రసాద్ గార్ల కూతురు నీలిమ వివాహం సందర్భంగా36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రేణుక-రాజు50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కల్లూరి రేణుక-రాజ లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, భాగ్యనగర్ నరేంద్ర బాబు, పురుషోత్తం,లింగంపెల్లి దేవయ్య, కుల్ల శ్రీనివాస్,కోడూరి మల్లేశం,గడ్డం శంకర్, బోయిని శ్రీనివాస్ మరియు వధువు బంధువులు పాల్గొన్నారు.



# కోరుట్ల గడి బురుజుల మైసమ్మ సాక్షిగా వీటి స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం..!

## ఇచ్చిన విఎల్టీ పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని తీర్మానం, మున్సిపల్ ముందు ధర్నా

## కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాలు ఐక్యవేదిక డిమాండ్

కోరుట్ల, మార్చి 30 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన గడి బురుజులు చారిత్రాత్మక కట్టడాలని వాటి



స్థలాలను అమ్ముకోవాలని చూస్తున్న రియాల్టర్లు వారికి సహకరిస్తున్న రాజకీయ పార్టీలలోని కొందరి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం కోరుట్ల ముదిరాజ్ సంఘ భవనంలో జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశానికి ముందుగా గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన నాయకులు అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు నాయకులు పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ చాళక్యుల కాలం నాటి సంపదనే ఈ గడి బురుజులు అని, కోనేరు బురుజులు శిథిలావస్థకు చేరిన వాటిని మరియు స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై వుందని ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా వున్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామ కంఠ, ఆబాది స్థలాలకు పట్టాదారులమని అమ్మకాలు చేస్తున్న వారి మాటలు ప్రజలు, పాలకులు నమ్మవద్దని అన్నారు. ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలపై పర్మిషన్లు లేకుండా



నిషేధం విధించిన ప్రభుత్వం పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియాల్టర్లు ఈ తతంగం చేస్తున్నారని ఆరోపించారు. దసరా ఉత్సవాలకు కోరుట్ల ప్రజలు ఎంతో పవిత్రంగా గడి స్థలాలలో జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా మహిశసూర వధ ఇవే స్థలాలో జరుగుతాయని ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు కండ్లు తెరవాలని ఈస్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని, ఈ స్థలాలలో ఇచ్చిన విఎల్టీలను రద్దు చేయాలని సమావేశం తీర్మానించింది.అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నాకు దిగారు. లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో విఎల్టీ వేసిన అధికారులను సస్పెండ్ చేయాలని ,విఎల్టీలను వేంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎం డి ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్, చింత భూమేశ్వర్ ప్రముఖ న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర శేఖర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు, సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్, బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఎన్‌ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్, టిడిపి నాయకులు పోతని సత్యం వివిధ సంఘాల నాయకులు ముజబీర్ రెహామాన్, ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం, బెక్కెం అశోక్, రాజు, మ్యాకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా .. ప్రజావాణి కి 225 ఫిర్యాదులు

కరీంనగర్ బ్యూరో, మార్చి 30(ప్రజాజ్యోతి ): ప్రజావాణి అర్జీలపై విచారణ జరిపి



సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తారని, ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 225 ఫిర్యాదులు వినతులు వచ్చాయి. సంబంధిత అధికారులు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల వద్దకే



స్వయంగా జిల్లా కలెక్టర్ వెళ్లి వినతి పత్రాలను స్వీకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను ఆలకించి తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ గృహ నిర్మాణశాఖ పిడి శ్రీనివాసు పలు అధికారులు పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

ముస్తాబాద్, మార్చి 30 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ-శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మొత్తం రూ.1,53,500 విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి: చేపూరి సందీప్‌కు రూ.51,000, తౌటి ఎల్లయ్యకు రూ.24,000, నాంపల్లి కల్పనకు రూ.24,000, దేశెట్టి వెంకట రాములు కు రూ.22,000, జంగా లక్ష్మీనారాయణ (వార్డు



సభ్యుడు)కు రూ.32,500 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ-శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమేని రాజు, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ పెద్దిగారి శ్రీనివాస్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, మెరుగు కిరణ్, మామిండ్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కేసుగాని చంద్రమౌళి, ఆది శేఖర్, రాయమల్లు, హరిబాబు తదితరులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.

# ఆగని ఇసుక మాఫియా దౌర్జన్యం ప్రజల ప్రాణాలకు ముప్పు

## మొలంగూర్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర రెండు ఇసుక లారీలు డి,

శంకరపట్నం: మార్చి 30 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ రెండు ఇసుక లారీలు ఎదురుగా ఢీకొట్టడంతో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి, సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు మొలంగూర్,ఆర్ అండ్ బీ రోడ్ వీణవంక నుండి ఇసుక లారీలు ప్రాణాలను పరిగెత్తిస్తున్న స్థానికులు తీవ్ర ఆందోళన కు గురి చేస్తూ నియంత్రణ లేకుండా కొనసాగుతున్నాయి అనుమతులు పరిమితులను అతిక్రమిస్తూ సాగుతున్న ఇసుక లారీలు ప్రజల్లో తీవ్ర భయాందోళనకు కారణం అవుతున్నాయి సోమవారం రోజున ఉదయం నుండి ఇసుక లారీలు వందల్లో రహదారిపై అతివేగంగా దూసుకెళ్తున్న లారీలను చూసి ప్రాణ భయంతో వణికి



పోతున్నారు ఎలాంటి భద్రత చర్యలు పట్టించుకోకుండా నియంత్రణ లేకుండా దూసుకెళ్తున్న ఇసుక లారీలను అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని లారీల వేగ నియంత్రణతో పాటు భద్రత ప్రయాణాలను కచ్చితంగా అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట కమిటీ నియామకం

జమ్మికుంట,మార్చి30 ( ప్రజాజ్యోతి ) : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కడి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించి జమ్మికుంట పట్టణ కమిటీని నియమించారు. పట్టణ అధ్యక్షుడిగా మద్దూరి శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా రాం రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా పాతకాల ఓదెలు, కార్యదర్శిగా ఇల్లందుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు, ఇళ్ల స్థలాలు, రూ.25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఉద్యమకారులు తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాట్నపెల్లిలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి, మార్చి 30 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం కాట్నేపల్లి గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిపిఓ వీరేందర్, పంచాయతీ కార్యదర్శి స్వరూప, ఏపీఎం సంపత్, మాజీ ఎంపీటీసీలు గాజంగి రాములు, తార లక్ష్మణ్, వార్డు సభ్యులు,అంబేద్కర్ సంఘం నాయకులు, మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు ,పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్ట్

గంభీరావుపేట మార్చి 30 (ప్రజా జ్యోతి): మాజీ సర్పంచుల కు రావలసిన పెండింగ్ బిల్లుల విషయంలో



సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలం నుంచి కొల్లమద్ది మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు వెళ్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

# డయాగ్నస్ సెంటర్ ఏర్పాటు హర్షణీయం

– సర్పంచ్ నారగాని రాంబాయి



**చింతకాని మర్చి 30ప్రజాజ్యోతి ప్రతినిధి :** పల్లెల్లో వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి అన్నారు. సోమవారం నాగులవంచలో నూతనంగా నెలకొల్పిన రమణ దయాగ్నెస్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. పరీక్షల్లో కచ్చితత్వం అవసరమని నిర్వాహకులు గడ్డం విజయ్ కి సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగులవంచ శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ కోదండరామ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ కూరపాటి తులసీరాం, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం అంబటి శాంతయ్య, జర్నలిస్టులు జొన్నలగడ్డ మల్లీశ్వరి,చావ అరుణ్ కుమార్ , గుడిద పిచ్చయ్య,గండారపు రామారావు , గ్రామ పెద్దలు మునుకుంట్ల సుబ్బారావు,ఆలశ్యం రవి,ఆలస్యం బసవయ్య,సిలివేరు సైదులు, కూరపాటి మురళి, రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు, మైలవరపు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్‌కు అన్నీ వసతులు సిద్ధం

**చింతకాని మర్చి 30ప్రజాజ్యోతి ప్రతినిధి** (హెచ్ పి వి)హ్యూమన్ పాపిలోమా వైరస్ సర్వైకల్ క్యాన్సర్ కు సంబంధించిన టీకాలు మన చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిద్ధంగా ఏర్పాటు చేయడం జరిగినది ఈ హెచ్ పి వి టీకాలకు 14 సంవత్సరములు నిండిన బాలికలకు పాఠశాలకు వెళ్లేవారు వెళ్ళని వారు మన చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేపు ఉదయం 9 గంటలకు అనగా31.03.2026. సమయం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు టీకాలు వేయి సమయం ప్రారంభోత్సవం జరగనున్నది కావున మన మండలంలోని 14 సంవత్సరాల నిండిన బాలికలు 15 సంవత్సరముల లోపు వారు అర్హులు. టీకాకు బాలికలు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుంది మొబైల్ కూడా తీసుకొని బాలిక యొక్క తల్లి గాని తండ్రి గాని తమ వెంట రావలసిందిగా మండల వైద్యాధికారి ఆల్తాఫ్ సూచించారు. కావున ఈ యొక్క కార్యక్రమానికి. మండల ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా రాజకీయ నాయకులు పెద్దలు అందరూ సహకరించవలసిందిగా కోరనైనది ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా చెప్పినారు.

### సాయి మెరిట్ హై స్కూల్‌లో

# ఘనంగా ఎఫ్‌ఎల్‌ఎస్-2026 సర్వే




**ముదిగొండ, మార్చి 30(ప్రజా జ్యోతి)** విద్యార్థుల ప్రాథమిక చదువు, లెక్కల నైపుణ్యాలను అంచనా వేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఎఫ్ఎల్ఎస్--2026 సర్వే ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలోని సాయి మెరిట్ హై స్కూల్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సర్వేలో భాగంగా మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ రెడ్డి, మండల విద్యాధికారి రమణయ్య, పాఠశాల ప్రతినిధి కందుల శంకరయ్య పర్యవేక్షణలో పరీక్షలు సక్రమంగా జరిగాయి. నిబంధనల ప్రకారం 12 మంది విద్యార్థులను యాదృచ్ఛికంగా ఎంపిక చేసి పరీక్షలు నిర్వహించారు. ఒక్కో విద్యార్థిని సుమారు 45 నిమిషాల పాటు పరీక్షించి, వారి చదువు, వ్రాత, లెక్కల సామర్థ్యాలను పరిశీలించారు. సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక గది ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులు పూర్తి సహకారం అందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పరిశీలకులు పాల్గొన్నారు.

### ఫ్లెక్సీల తొలగింపుతో పర్యావరణ

# పరిరక్షణకు చర్యలు తీసుకోండి: యెర్రా కామేష్



**కొత్తగూడెం, మార్చి 30 ( ప్రజాజ్యోతి)** కొత్తగూడెం నియోజకవర్గంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు జాతీయ రహదారుల సెంటర్ పోల్స్‌పై విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ప్రమాదాలకు దారితీస్తోందన్నారు. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న ప్రింటింగ్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని పలు మండలాల్లో భారీ హోర్డింగులు ఎలాంటి అనుమతులు లేకుండానే ఏర్పాటు చేస్తున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ మరియు పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ ఫ్లెక్సీల వినియోగం కొనసాగడం పర్యావరణానికి హానికరమని పేర్కొన్నారు. గతంలో కలెక్టర్‌గా పనిచేసిన అనుదీప్ జిల్లాలో ఫ్లెక్సీ హోర్డింగ్‌ల తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా అదే విధంగా చర్యలు తీసుకుని అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, కొండా విజయభాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక పీహెచ్‌సీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

– 216 మందికి వైద్య సేవలు



**పినపాక,మార్చి 30(ప్రజాజ్యోతి):** పినపాక మండలం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రత్యేక అధికారి తాతారావు, పినపాక సర్పంచ్ అలివేలు, తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 216 మంది రోగులు వైద్య సేవలు పొందగా, అందులో పురుషులు 75 మంది, మహిళలు 141 మంది ఉన్నారు. మొత్తం 28 పరీక్షలు నిర్వహించారు. విభాగాల వారీగా చూస్తే ఆర్థోపెడిక్ విభాగంలో 36 మంది, పిల్లల వైద్య విభాగంలో 8 మంది, కంటి వైద్య విభాగంలో 21 మంది, జనరల్ మెడిసిన్‌లో 90 మంది, ప్రసూతి ఉ గైనకాలజీ



విభాగంలో 61 మంది సేవలు పొందారు. ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పినపాక మెడికల్ ఆఫీసర్లు దుర్గా భవాని, వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆర్బీఎస్‌కే బృందం, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఖమ్మం మైనార్టీ విభాగం సేవలకు

# ఏఐసీసీ గుర్తింపు అబ్బాస్ బేగ్‌కు భద్రాద్రి జిల్లా అదనపు బాధ్యతలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఖమ్మం నగర మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె అబ్బాస్ బేగ్ అంకితభావాన్ని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ ) మైనార్టీ విభాగం గుర్తించింది. ఖమ్మం నగరంలో ఆయన చేసిన విశేష సేవలను పరిగణనలోకి తీసుకున్న పార్టీ అధిష్టానం, పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అదనపు పరిశీలకుడిగా (ఖూఎంఎఅఖ్ఈశీఱఖ్రీ ఖూఎంవతీజవతీ) నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. సేవలకు దక్కిన సముచిత గౌరవంగత కొన్నేళ్లుగా అబ్బాస్ బేగ్ ఖమ్మం నగర వ్యాప్తంగా మైనార్టీల సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడం, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటంలో ఆయన చూపిన చొరవను ఏఐసీసీ మైనార్టీ విభాగం ప్రశంసించింది. ఈ క్రమంలోనే భద్రాద్రి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయనకు ఈ అదనపు బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, ప్రజలు అబ్బాస్ బేగ్ కి కొత్త బాధ్యతలు దక్కడం పట్ల ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన నాయకత్వం: అబ్బాస్ బేగ్ పనితీరు సామాన్య కార్యకర్తలకు ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని నాయకులు కొనియాడారు. ప్రజల ఆకాంక్ష: కేవలం మైనార్టీ విభాగమే కాకుండా, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జెండా మరింత రెపరెపలాడాలని ప్రజలు,అభిమానులు కోరుకుంటున్నారు. అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉన్న అబ్బాస్ బేగ్, భద్రాద్రి జిల్లాలో కూడా పార్టీకి మంచి ఊపు తీసుకువస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కృతజ్ఞతలు తెలిపిన అబ్బాస్ బేగ్ తనపై నమ్మకం ఉంచి భద్రాద్రి జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ మైనార్టీ విభాగం పెద్దలకు,రాష్ట్ర నాయకత్వానికి అబ్బాస్ బేగ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా,తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మైనార్టీలను ఏకం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్,ఏఐసీసీ మెంబర్ చోటేబాబా, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,ఆర్టీవో మెంబర్ గజ్జల వెంకన్న, నగర ఎన్ ఐ సి యు అధ్యక్షులు యశ్వంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ మహిముద్, సయ్యద్ ఫరీద్,ఖాదిరి,షేక్ ఇర్ఫాన్ మైనార్టీ విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు అబ్బాస్ బేగ్ నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ధాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు,డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా,జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రేగళ్ల పీహెచ్‌సీపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

– నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఆదేశాలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రజా జ్యోతి:** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అక్కడి వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని పరిశీలించి, పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి హాజరయ్యే రోగుల సంఖ్యపై వివరాలు తెలుసుకున్నారు. రక్త పరీక్షల కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, అందుబాటులో ఉన్న టీకాల పరిస్థితిపై కూడా ఆరా తీశారు. అత్యవసర సేవల స్థితిగతులు, అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా విచారణ చేశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా కుక్క కాటుకు గురైన ఓ బాలుడిని కలెక్టర్ పరామర్శించి, అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సమర్థవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీలో మెడికల్ ఆఫీసర్ స్వప్న, టీపీఎంఓ, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబి ప్రైవేట్ కార్మికుల ప్రాణాలకు ముప్పు

- విపిఆర్ దుర్గా ఓబి కంపెనీలో ఎక్కడా కనిపించని రక్షణ సూత్రాలు
- నిద్రావస్థలో ఏరియా సింగరేణి సేఫ్టీ అధికారులు
- డిప్యూటీ డైరెక్టర్ మైన్ సేఫ్టీ (డిడిఎంఎస్) మైనింగ్ మెకానికల్, సీడఎండి దృష్టి సారించాలి
- సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి





**మణుగూరు, మార్చి 30, (ప్రజాజ్యోతి)** :మణుగూరు ఏరియా సింగరేణి ఓసి-2 విపిఆర్ దుర్గా (డిఐఎంపిఎల్) ఓబి కంపెనీలో పనిచేస్తున్న ప్రవేట్ కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ సూత్రాలు కరువైనవని దీంతో వారి ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఓసి-2 విపిఆర్ దుర్గా (డిఐఎంపిఎల్) ఆదివారం మొదటి షిఫ్ట్ లో 740 ఆర్ఎల్ లో 196 నంబర్ గల స్కానియా డంపర్ లోడుతో బ్రేక్ డౌన్ కావడంతో సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తరువాత టైరు పేలిన దుర్ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ఆగిపోయిన స్కానియా డంపర్ టైర్ విప్పే క్రమంలో ప్రమాదవశాత్తు టైరు పేలిన సంఘటనలో బీహార్ కు చెందిన టైరు ఫిట్టర్ మహమ్మద్ సర్ఫరాజ్ (40) తీవ్రంగా గాయపడగా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారని చెప్పారు. జగదీష్ కుష్వాల్ (50), మంతు కుమార్ (30), మహమ్మద్ తాజ్ అన్వర్ (20)లకు స్వల్ప గాయాలయ్యాయి. సాయిబులాల్ యాదవ్ (50)కు తీవ్ర గాయాల అవడంతో మెరుగైన వైద్యం కోసము కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. నాసరికమైన చైనా టైర్లు వాడడం వల్లనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని విమర్శించారు. డంపర్ టైర్లు తీయడానికి ఫోర్క్ లిఫ్టర్ మిషన్ సహాయంతో ఊడదీయాల్సిన టైర్లని కార్మికులను పెట్టి తీయడం వల్లనే ప్రమాదము చోటు చేసుకున్నదని మండిపడ్డారు. ఏరియా అధికారులు సేఫ్టీ అధికరికి రెండుసార్లు బదిలీ అయినా బదిలీ చేయకుండా ఇక్కడ ఉంచడానికి గల కారణాలు ఏంటని ప్రశ్నించారు. సదరు అధికారి మణుగూరు ఏరియాలో 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తూ పాతుకపోయాడని తీవ్రంగా తూర్పారబట్టారు. లాంగ్ స్టాండింగ్ ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని కార్మిక సంఘాల నేతలు, కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సేఫ్టీ ఓవర్మెన్స్ రెస్ట్ రూములకే పరిమితమై మైన్ లో ఎలాంటి పర్యవేక్షణ చెయ్యకుండా ఆఫీసుకే అంకితమవుతూ ప్రైవేట్ ఓబి కంపెనీ ఇచ్చే బహుమతులకు వారి డ్యూటీలు మర్చిపోయారని తీవ్రంగా మండిపడ్డారు. వాహనాలకు సరైన ఫిట్నెస్ లేక నిరంతరం ఏదో ఒక ప్రదేశంలో స్కానియా డంపర్లు ఆగిపోవడం పరిపాటిగా మారిందన్నారు. దీంతో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని త్వరలోనే డిప్యూటీ మైనింగ్ సేఫ్టీ డిఎంఎస్ హైదరాబాద్ వారికి, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఓబి కంపెనీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నట్టు కర్నె రవి తెలియజేశారు.

## ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభం

### కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్ జబరి రవీందర్

ఆసిఫాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి:
ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ



ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) నిధులతో, స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీ సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ జబరి రవీందర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు ప్రవీణ్, రాజు, మోహన్, తిరుపతి, భారతి, సునీతతో పాటు గ్రామస్తులు గణపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ఈ రహదారి నిర్మాణం ఎంతో దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..
ఎ÷-లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు



చేపడతాం' అని హెచ్చరించారు. ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 'ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయి. ఆ ద్వీపాన్ని మేం స్వాధీనం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. కొన్నాళ్లు మా ఆధీనంలో ఉంచుకోవచ్చు. ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే' అని ట్రంప్ పేర్కొన్నారు అంతేకాదు.. ఇరాన్ హర్మూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు. అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై ఎఫ్-31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

## కాళేశ్వరంతో లక్షకోట్లు ప్రజాధనం వృథా

మొదటిపేజీ తరువాయి..
చేపట్టాలంటూ రాజ్యసభలో కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ పైవిధంగా స్పందించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటుపై ఎన్డీఎస్ఏ నివేదికను ఈ



సందర్భంగా ఆయన ఉటంకించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలను కేంద్ర బృందం అధ్యయనం చేస్తోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ నిధుల వినియోగంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రమంత్రి సి.ఆర్.పాటిల్ ధ్వజమెత్తారు. రాష్ట్రం వద్ద రూ.873 కోట్లు ఉన్నా.. మూడేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.194 కోట్లేనని ఆయన గుర్తు చేశారు. మూడేళ్లుగా ఒక్క కొత్త స్కీమ్ ప్రతిపాదన కూడా తెలంగాణ ప్రభుత్వం నుంచి రాలేదని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్ పెదవి విరిచారు. మరోవైపు తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ చే విచారణ జరిపించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు

మొదటిపేజీ తరువాయి..
జైలు శిక్ష పదేళ్లు, రూ. లక్ష జరిమానా విధిస్తారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో విద్వేష పూరిత ప్రకటనలు, ప్రసంగాలు సైతం పెరిగాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఇకపై సంఘం, సమూహం, సమావేశాల్లో ద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు ఉండొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. మతం, జాతి, కులం, వర్గం, స్త్రీ, పురుష, లైంగిక, జన్మస్థలం, నివాసం, భాష, అశక్తత, తెగలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు, ప్రసంగాలు ఉండొద్దని ఈ బిల్లును తీసుకొచ్చింది. మాటల ముద్రణ, ప్రచురణ, ఎలక్ట్రానిక్ మాధ్యమం/సాధనాల ద్వారా సమాచార మార్పిడి ఉన్నా ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. ఈ బిల్లు ద్వారా ఎలాంటి అసభ్యకర కంటెంట్, సందేశం, సమాచారం ఉంటే వాటిని తొలగించాలని ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సర్వీస్ ప్రొవైడర్లను హెచ్చరించే అధికారం అధికారులకు ఉంటుంది. ఇక మీద సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడినా?, రెచ్చగొట్టే పోస్టులు చేసినా జైలు శిక్ష తప్పదు! అయితే హేట్ స్పీచ్ బిల్లు అత్యంత ప్రమాదకరమని బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రాజకీయ కక్షసాధింపులకే హేట్ స్పీచ్ బిల్లు అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో హేట్ స్పీచ్ ప్రివెన్షన్ బిల్లును సెలక్ట్ కమిటీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ఆధారాలు లేకున్నా అరెస్ట్ చేసేలా బిల్లు ఉందని, చట్టాలు ప్రజల రక్షణ కోసం ఉండాలి.. ప్రజల గొంతు నొక్కడానికి కాదని విమర్శించారు. ఇలాంటి చట్టం చేసేముందు హౌస్ కమిటీ వేయాలని.. చర్చ సాగాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 4 అనేది ప్రజాస్వామ్యానికి డెత్ వారెంట్ అని.. హేట్ స్పీచ్ బిల్లును వ్యతిరేకిస్తున్నామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు' పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్ అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు.
శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యుద్ధంనిశ్శబ్ద విధ్వంసం..

ఆకాశం నీలంగా ఉండడం మర్చిపోయింది
మేఘాల చాటున మృత్యువు నిరంతరం
వర్షిస్తుంది
మారణహోమం
నిప్పుల వర్షం కురిపిస్తుంది
నేల తల్లి గుండె చెరువవుతోంది..
నగరాలు అస్థిపంజరాలుగా మారుతున్నాయి
అధికార దాహం ఒకరిదైతే
అనాథలవుతున్న ప్రాణాలు వేల సంఖ్యలో!
యుద్ధం అంటే గెలుపు కాదు
అది మానవత్వం ఓడిపోయిన రోజు..
ప్రతి శిథిలం కింద ఒక కల విధ్వంసం
అవుతుంది
తుపాకీ గొట్టం నుంచి వచ్చే తూటాకి
భాష తెలియదు, మమకారం అసలే
తెలియదు!
నగరాలు మరుభూములుగా మారుతున్నాయి
కలల సౌధాలు కూలిపోతున్నాయి..
ప్రతి బాంబు దాడి వెనుక నిశ్శబ్ద స్మశానాలే
ప్రతి మృతదేహం వెనుక ఒక తీరని వేదన!
శాంతి కపోతం రెక్కలు విరిగి
రక్తం మడుగులో విలవిలలాడుతోంది..
సరిహద్దుల గీతలపై చిందుతున్న నెత్తురు
ఏ విజయానికి సాక్ష్యంగా నిలుస్తుంది?
ఆయుధాలు ఆగిపోవాలి..
ప్రేమ అనురాగాలు చిగురించాలి..
విధ్వంసం ఆగి, శాంతి వికసించే
కొత్త ఉదయం కోసం ప్రపంచం ఎదురు
చూస్తోంది..



మధుశ్రీ నలుబోల
జర్నలిస్ట్
MA, PGDHR,
PGDWMMT.

## చైనా సిసి కెమెరాల బ్యాన్

కఠిన ఆంక్షలు విధించబోతోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం భారత మార్కెట్లో హెక్ విషన్ , దాహువా, టీపీ-లింక్ వంటి చైనా కంపెనీల హవా నడుస్తోంది. అయితే.. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త సర్టిఫికేషన్ నిబంధనల ప్రకారం.. ఇంటర్నెట్‌తో అనుసంధాన మయ్యే ఈ చైనా కంపెనీల నిఘా పరికరాల అమ్మకాలను భారత్‌లో నిలిపివేయనున్నారు. ముఖ్యంగా 'స్టాండ్డంల్గ÷జేషన్ టెస్టింగ్ అండ్ క్వాలిటీ సర్టిఫికేషన్' అనుమతి ఉన్న కెమెరాలను మాత్రమే ఇకపై దేశంలో విక్రయించాల్సి ఉంటుంది. నిఘా పరికరాలు అత్యంత సున్నితమైన సమాచారాన్ని సేకరిస్తాయి. విమానాశ్రయాలు, ప్రభుత్వ భవనాలు, రవాణా కేంద్రాలు వంటి కీలక ప్రాంతాల్లో వీటిని ఉపయోగిస్తారు. ఈ క్రమంలో చైనా కెమెరాల ద్వారా దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భారత భద్రతా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కెమెరాల్లో రహస్యంగా 'బ్యాక్ డోర్' యాక్సెస్ ఉండే అవకాశం ఉందని, దీని ద్వారా సేకరించిన సమాచారం విదేశీ సర్వర్లకు చేరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రక్షణ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో చైనా కెమెరాలను వాడటం వల్ల మన వ్యూహాత్మక సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న సర్వైలెన్స్ మార్కెట్‌లలో ఒకటి. తాజా నిర్ణయం వల్ల చైనా కంపెనీలకు గట్టి దెబ్బ తగిలే అవకాశం ఉండగా.. భారతీయ తయారీదారులకు ఇది పెద్ద అవకాశంగా మారనుంది. తద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ పెరగనుంది. మొత్తానికి.. డేటా భద్రతే లక్ష్యంగా ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం టెక్నాలజీ , రక్షణ రంగాల్లో పెను మార్పులకు దారితీయనుంది.

## రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలపై మండలిలో ఆందోళన

మొదటిపేజీ తరువాయి..
కావడం గమనార్హం. కాగా, సస్పెన్షన్‌కు నిరసగా బీఆర్ఎస్ మండలి సభ్యులు చైర్మన్ పోడియం వద్ద నిరసన తెలిపారు. ఈ క్రమంలో మండలి సభ్యులను మార్షల్స్ బలవంతంగా లాక్కెళ్లారు. అక్రమ మైనింగ్ అంశంలో రాఘవ కన్‌స్టక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. చైర్మన్ పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ ఈ అంశంపై సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు శాసనసభలో సీఎం రేవంత్ స్పష్టం చేశారని చెప్పారు. సభ సజావుగా సాగేందుకు బీఆర్ఎస్ సభ్యులు సహకరించాలని కోరారు. మరోవైపు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా సభా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని పదే పదే కోరారు. పెద్దల సభ గౌరవాన్ని కాపాడాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన కొనసాగించడంతో వారిని



సస్పెండ్ చేయాలని మంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో ఒకరోజుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలను మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ఇప్పటికే అసెంబ్లీలో కూడా బిఆర్ఎస్ సభ్యులను ఆదివారం సస్పెండ్ చేశారు. సోమవరంతో అసెంబ్లీ సమావేశాలు ముగియనున్నాయి. ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్టక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. లోక్ భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వేల కోట్ల ప్రజా సంపదను మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ ద్వారా కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష బృందం ఆరోపించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..
ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఏ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామాగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967